




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 29 | కర్నూలు | శుక్రవారం మార్చి 06 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00


Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# దేశంలో తగ్గుతున్న ఫర్టిలిటీ రేటు



- రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదు
- 2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు
- ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారికి ప్రభుత్వం ప్రోత్సాహం
- కటుఉంబ నియంత్రణ నుంచి జనాభా పెరుగదల లక్ష్యం
- పాపులేషన్ పాలసీపై చర్చ జరగాలి
- అసెంబ్లీలో డ్రాఫ్ట్ ప్రవేశ పెట్టిన సిఎం చంద్రబాబు

అమరావతి,మార్చి5(శ్రీచక్ర) : జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ లాంటి దేశాల్లో ఫెర్టిలిటీ రేట్ తగ్గుతోందని.. భారత్‌తో పాటు ఏపీ లాంటి రాష్ట్రాల్లోన్రూ ఈ తరహా పరిస్థితే నెలకొందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టోటల్ ఫెర్టిలిటీ రేట్ 1.5గా ఉందని.. 1993లో ఇది 3.0గా నమోదైందని సీఎం వివరించాం˘ు. టీఎఫ్ఆర్ వేగంగా తగ్గితే పని చేసే వయస్సులో ఉన్నవారి సంఖ్య గణనీయంగా తగ్గి, ఆర్థిక వృద్ధి మందగిస్తుందని హెచ్చ రించారు. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. ఏపీ శాసనసభలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీకి అత్యంత కీలకమైన పాలసీని శాసనసభలో ప్రకటించారు. ఇప్పటి వరకు ఫ్యామిలీ ప్లానింగ్‌కు ప్రాధాన్యం ఇచ్చామని.. ఇకపై పాపులేషన్ కేర్ వైపు దృష్టి సారించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం డ్రాఫ్ట్ పాలసీని శాసనసభలో ప్రవేశపెట్టి ప్రజల ముందు ఉంచుతున్నామని వివరించారు. దీనిపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలని కోరుతు న్నామని సీఎం తెలిపారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదవుతున్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగితే 2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు ఉంటారని అన్నారు. మహిళల లేబర్ ఫోర్సు పార్టిసిపేషన్ రేట్ ప్రస్తుతం 31 శాతంగానే ఉంటుందని.. ఇది 59 శాతానికి చేరితే రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతం పెరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. పాపులేషన్ మేనేజ్‌మె ంట్ కోసం ఐదు అంచెల లైఫ్ సైకిల్ విధానాన్ని అమలు చేయాల్సి ఉందన్నారు. మాతృత్వం, శక్తి, క్షేమం, నైపుణ్యం, సంజీవని లాంటివి ఐదు పిల్లర్లుగా పనిచేస్తాయన్నారు. వృద్ధాప్యం వరకు ప్రతి దశలో ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. పిల్లలు లేక ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారిని ప్రభుత్వం ఆదుకుంటుందని.. మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసి, సబ్సిడీపై పీపీపీ మోడల్‌లో ఐవీఎఫ్(ఎ÷ఎఈ) సేవలు అందించాలని యోచిస్తున్నామని అన్నారు. సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ప్రస్తుతం 8.8 శాతంగా ఉన్న టీనేజి గర్భధారణలను 3 శాతం కంటే తక్కువకు తగ్గించే చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 10 మంది చిన్నారులు ఉన్న చోట చైల్డ్ కేర్ సెంటర్లు, పింక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు సీఎం తెలిపారు. మహిళల రక్షణ కోసం షీ క్యాబ్స్ అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నామన్నారు. విశాఖపట్నంలో రూ.172 కోట్లతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఎక్కువగా పనిచేసే ప్రాంతాల్లో కొత్త వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. మూడో సంతానం, ఆపై జననాలకు తల్లులకు ఆలోచిస్తున్నామని అన్నారు. త్వరలో 'తల్లిదండ్రుల సమాన బాధ్యత' పేరుతో కుటుంబ బాధ్యతలు పంచుకోవడంపై అవగాహన క్యాంపెయిన్ నిర్వహిస్తామని సీఎం తెలిపారు. 2047 నాటికి ఏపీలో వృద్ధుల జనాభా 23 శాతం ఉంటుందని అంచనా వేస్తూ, ప్రతి జిల్లాలో వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు సీఎం. 175 సీహెచ్‌సీలలో రెండు వారాలకు ఒకసారి ప్రత్యేక క్లినిక్ నిర్వహిస్తామని తెలిపారు. సిల్వర్ స్కిల్స్ రిజిస్ట్రీ ద్వారా 50,000 రిటైర్డ్ ప్రొఫెషనల్స్‌ను మెంటరింగ్‌లో భాగం చేస్తామన్నారు. రిటైర్మెంట్‌కు 15 రోజుల వెల్‌నెస్ లీవ్, రూ.50,000 ఆరోగ్య నిధి అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# శాసనమండలిలో మరోమారు గందరగోళం

## అచ్చన్నాయుడు క్షమాపణలకు వైసిపి డిమాండ్


## గత వైసిపి లడ్డూ కల్తీ నివేదికలు తొక్కిపెట్టిందన్న ఆనం

## గందరగోళం మధ్యే సభను వాయిదా వేసిన ఛైర్మన్




అమరావతి,మార్చి5(శ్రీచక్ర) : తీవ్ర గందరోగళం మధ్య శాసనమండలి శుక్రవారానికి వాయిదా పడింది. సభను వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ మోషెన్ రాజు ప్రకటించారు. శాసనమండలిలో మరోసారి గందరగోళం నెలకొంది. తిరుమల నెయ్యి కల్తీ అంశంపై లఘు చర్చ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఈ అంశంపై వివరణ ఇస్తుండగా వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. మంత్రి వివరణ సమయంలోనే మతాల ప్రస్తావన చేసిన అచ్చెన్నాయుడిని మంత్రి పదవి నుంచి తొలగించాలని వైసీపీ సభ్యులు నినాదాలు చేశారు. వైసీపీ సభ్యులు ఛైర్మన్ పోడియం పైకి ఎక్కి నిరసన చేయడంతో సభను కొద్ది సేపు వాయిదా వేశారు ఛైర్మన్. బుధవారం ఛైర్మన్‌పై అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో వచ్చిన పోస్టులపై వైసీపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని వైసీపీ సభ్యుడు అప్పిరెడ్డి డిమాండ్ చేశారు. అప్పిరెడ్డి డిమాండ్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఛైర్మన్ ఆదేశాలు ఇచ్చారు. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను ఛైర్మన్‌ను ఉద్దేశించి నిన్న చేసిన వ్యాఖ్యలపై వెంటనే వివరణ ఇచ్చానని మంత్రి చెప్పారు. 'పోస్టులు పెట్టేది వాళ్లే, ప్రస్తావించేది వాళ్లే' అని వైసీపీ సభ్యులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అయితే, నిన్న వైసీపీ అధినేత జగన్ క్రిస్టియన్ అని తాను చేసిన వ్యాఖ్యలపై ఇంతవరకు సమాధానం లేదని, ఆ వ్యాఖ్యలకు తాను ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని మంత్రి స్పష్టం చేశారు. అచ్చెన్నాయుడు వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పాలని వైసీపీ డిమాండ్ చేసింది. వైసీపీ సభ్యులు ఛైర్మన్ పోడియంను చుట్టుముట్టారు. నిరసన మధ్యనే లడ్డూ అంశంపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వివరణ ఇచ్చారు. తిరుమల లడ్డూ కల్తీ జరిగిందని నివేదికలన్నీ చెబుతున్నా.. వైకాపా సభ్యులు దుష్ప్రచారాలు చేస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. తిరుమల లడ్డూపై స్టేట్‌మెంట్ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వైకాపా సభ్యులు నినాదాలు చేశారు. గందరగోళ పరిస్థితి తలెత్తడంతో మండలి ఛైర్మన్ మోషేను రాజు సభను శుక్రవారానికి వాయిదా వేశారు.'జగన్ నాయకత్వంలో నివేదికలను తొక్కిపెట్టిన విషయం అందరికీ తెలుసు. టెండర్లన్నీ మార్చి నిబంధనలను తుంగలో తొక్కారు. తమకు అనుకూలంగా నిబంధనలను మార్చుకున్నారు. కల్తీ జరగడం వాస్తవమేనని వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి ఒప్పుకొన్నారు కదా. ఆనాటి తితిదే ఛైర్మన్లే ఒప్పుకొన్నప్పటికీ.. వైకాపా నేతలు మాత్రం ఒప్పుకోవడం లేదు. వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది‘ అని ఆనం అన్నారు. అయినప్పటికీ వైసీపీ నిరసనలు కొనసాగడంతో ఛైర్మన్ సభను కొద్దిసేపు వాయిదా వేశారు. అనంతరం కూడా సభ ఆర్డర్‌లో లేకపోవడంతో నేటికి వాయిదా వేశారు.

# యుద్ధం కాదు.. చర్చలే పరిష్కారం: ప్రధాని మోదీ



ఢిల్లీ, మార్చి 5(శ్రీచక్ర) : ఇరాన్, ఉక్రెయిన్ యుద్ధాలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏ సమస్యకైనా సైనిక యుద్ధం పరిష్కారం కాదని వ్యాఖ్యానించారు. ఇరాన్ పరిస్థితులు, రష్యా ? ఉక్రెయిన్ యుద్ధాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా సమస్యలకు పరిష్కారం యుద్ధరంగంలో కాదని.. చర్చలు–దౌత్యంలోనే ఉందని స్పష్టం చేశారు. ఈ మేరకు ప్రధాని మోదీ ఓ ప్రకటన విడుదల చేశారు.

**దౌత్య మార్గాన్ని అనుసరించాలి..** ప్రపంచ దేశాలు సంభాషణ, దౌత్య మార్గాన్ని అనుసరించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రాంతీయ ఉద్రిక్తతలు తగ్గించేందుకు శాంతియుత పరిష్కారం అవసరమని వ్యాఖ్యానించారు. భారత్ ఎప్పటినుంచో శాంతి, సంభాషణ, దౌత్యానికి మద్దతు ఇస్తోందని స్పష్టం చేశారు. ప్రపంచంలో యుద్ధాల వల్ల మానవ నష్టం పెరుగుతుందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు.

# రహదారి పక్కన వృక్షాల తొగింపు

## తరలించేందుకు ప్రత్యేక పాలసీ తీసుకువస్తాం

## అసెంబ్లీలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



అమరావతి,మార్చి5(శ్రీచక్ర) : రహదారుల పక్కన ఉన్న భారీ వృక్షాలను విస్తరణ సమయంలో తొలగిస్తున్నారని.. వందేళ్లకు పైగా వయసున్న చెట్లను తొలగించటం బాధాకరమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. వాటిని వేరే ప్రాంతానికి తరలించడానికి ప్రత్యేక పాలసీ తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. నెలరోజుల్లోనే ఈ విషయంపై సానుకూల నిర్ణయం వస్తుందని తెలిపారు. పంచాయతీరాజ్ బడ్జెట్ రూ.1 5,485కోట్లు, గ్రామీణాభివృద్ధి శాఖ రూ.11,217కోట్లు, అటవీ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలు రూ.713 కోట్ల బడ్జెట్ గ్రాంట్ల కోసం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. కొత్త జిల్లాల్లో జిల్లా పరిషత్ కార్యాలయ˘ాలు ఏర్పాటు చేస్తామని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. ఎన్నికల్లోపు ఈ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణపైనా దృష్టి పెడతామని తెలిపారు. మొక్కలకు జియో ట్యాగింగ్ విషయం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని వివరించారు. పట్టుబడిన ఎర్రచందనం విక్రయంపై మంత్రివర్గ ఉపసంఘం త్వరలోనే ఓ నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఏపీలో మూడు వేల గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్నట్లు గుర్తించామని అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామనా న్రు. 15వ ఆర్థిక సంఘం నిధులను స్థానిక సంస్థలకు సకాలంలో ఇచ్చామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# అర్జున్ టెండూల్కర్ వివాహం

## హాజరైన లోకేశ్,బ్రాహ్మణి దంపతులు



ముంబై,మార్చి5(శ్రీచక్ర) : మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ వివాహం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సతీమణి బ్రాహ్మణితో కలిసి హాజరయ్యారు. వీరిని సచిన్ టెండూల్కర్ కుటుంబం సాదరంగా స్వాగతించింది. అనంతరం.. ఈ కార్యక్రమానికి హాజరైన రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీతో లోకేశ్, బ్రాహ్మణిలు మాట్లాడారు. వివాహ వేడుకలో పాల్గొనడం కోసం లోకేశ్ దంపతులు గురువారం ఉదయం ముంబైకి బయల్దేరి వెళ్లారు.ఈ సందర్భంగా నారా లోకేశ్ దంపతులు నవ వధూవరులైన అర్జున్ టెండూల్కర్, సానియా చందోక్‌లను ఆశీర్వదించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు కూడా ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు. మాజీ క్రికెటర్లు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు కలిసి ఈ వేడుకను మరింత వైభవంగా మార్చారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు అర్జున్ – సానియాలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.వీరితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు కూడా ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు.

# మంత్రి అనితకు అస్వస్థత...

అమరావతి,మార్చి5(శ్రీచక్ర) :రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అస్వస్థతకు గురయ్యారు. గురువారం అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ఆమె



కొంత అస్వస్థతకు గురయ్యారు. దీంతో అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న వైద్యులు.. అనితకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు బీపీ అధికంగా ఉందని గుర్తించారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం విజయవాడలోని ఆసుపత్రికిమంత్రి అనిత వెళ్లారు. అయితే తన అనారోగ్యంపై వస్తున్న వార్తలపై హోం మంత్రి అనిత స్పందించారు. తన ఆరోగ్యం బాగానే ఉందని స్పష్టం చేశారు. తన ఆరోగ్యంపై ఎవరు ఆందోళన చెందవద్దన్నారు కొద్దిపాటి అలసట కారణంగా చిన్న ఇబ్బంది కలిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం తన ఆరోగ్యం బాగానే ఉందని హోం మంత్రి వంగలపూడి అనిత వివరణ ఇచ్చారు.

# టిడ్కో ఇళ్లపై అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రకటన.. ఉగాది నాటికి

అమరావతి, మార్చి 5(శ్రీచక్ర) : ఏపీలోని నగరాలు, పట్టణాల్లో జనాభా ప్రస్తుతం 36 శాతం ఉండగా, 2047 నాటికి 60 శాతానికి చేరుతుందని మంత్రి నారాయణ తెలిపారు. దీనికి తగినట్లుగా సదుపాయాలు కల్పించడంపై దృష్టి సారించామని చెప్పారు. గురువారం ఏపీ శాసనసభలో పురపాలకశాఖ బడ్జెట్ రూ.14,538కోట్ల బడ్జెట్ గ్రాంట్ల కోసం అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చెత్త సేకరణ, నిర్వహణ, నీటి పునర్వినియోగం, ప్రతి ఒక్కరికీ ఇళ్లు, రోడ్లు, ఆసుపత్రులు, శ్మశానాలు వంటి అంశాలపై దృష్టి సారించామని మంత్రి వివరించారు.ప్రస్తుతం నగరాలు, పట్టణాల్లో 2100 ఎంఎల్‌డీ తాగునీరు సరఫరా చేస్తున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా డంపింగ్ యార్డుల్లోని చెత్తను పూర్తిగా క్లియర్ చేస్తున్నామని.. జూన్ నాటికి అన్ని డంపింగ్ యార్డులు శుభ్రంగా తయారవుతాయని వెల్లడించారు. గతంలో 5 లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించగా.. వైసీపీ అధికారంలోకి వచ్చాక వాటిని 2.65 లక్షలకు కుదించి, రంగులు మార్చిందన్నారు. ఇళ్లు కట్టకుండానే బిల్లులు చేసిందని విమర్శించారు. దీంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం రూ.4,451 కోట్లు హడ్కో రుణం మంజూరైందని.. ఉగాది నాటికి లక్ష టిడ్కో ఇళ్లు సిద్ధం చేస్తామని మంత్రి తెలిపారు.పరిశుభ్రమైన వాతావరణంలో 205 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. వీటి ద్వారా 3.07 కోట్ల మంది అల్పాహారం, 3.64 కోట్ల మంది భోజ నం, 1.59 కోట్ల మంది రాత్రి భోజనం తీసుకున్నారని వివరించారు. గ్రామీణ



ప్రాంతాల్లో మరో 75 క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. నగరాలు, పట్టణాల్లో భవన నిర్మాణ అనుమతులను సులభతరం చేశామన్నారు.

# సంపాదకీయం

## సోషల్ మీడియాలో 'అడల్ట్' సెగ..

ప్రస్తుతం సోషల్ మీడియా ప్రపంచాన్ని ఒక కొత్త వైరస్ వణికిస్తోంది. అదే 'అడల్ట్ కంటెంట్'. ఒకప్పుడు సెన్సార్‌షిప్ ఉన్న సినిమాలకో లేదా ప్రత్యేక వెబ్‌సైట్లకో పరిమితమైన ఈ అశ్లీల కంటెంట్.. ఇప్పుడు మన అరచేతిలో ఉండే స్మార్ట్‌ఫోన్ ద్వారా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ ఫీడ్‌లలో యథేచ్ఛగా దర్శనమిస్తోంది. సాధారణంగా సోషల్ మీడియా సంస్థలు అడల్ట్ కంటెంట్‌ను గుర్తించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అల్గారిథమ్‌లను వాడుతుంటాయి. అయితే.. కేటుగాళ్లు అంతకుమించి ఆలోచిస్తున్నారు. ఏఐ అల్గారిథమ్‌లను మోసం చేసేందుకు వీడియోలపై రకరకాల ఫిల్టర్లు వాడటం, అసభ్య పదజాలాన్ని డైరెక్ట్‌గా వాడకుండా కోడ్ లాంగ్వేజ్‌ను ఉపయోగించడం చేస్తున్నారు. ఫలితంగా ఈ వీడియోలు ఫిల్టర్లకు చిక్కకుండా నెటిజన్ల ఫీడ్‌లోకి వచ్చేస్తున్నాయి. ఇది నేటి యువత ఆలోచనా ధోరణిని చెడు మార్గం వైపు మళ్లిస్తోందని సామాజిక విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో హీరోయిన్ల డీప్‌ఫేక్ వీడియోలు, ఇతర అసభ్యకర పోస్టుల విషయంలో 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) వ్యవహరించిన తీరుపై భారత ప్రభుత్వం తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐటీ నిబంధనల ప్రకారం కంటెంట్ నియంత్రణ చేయకపోతే.. ఆ సంస్థకు ఉన్న 'సేఫ్ హార్బర్' రక్షణను తొలగిస్తామని, అవసరమైతే దేశంలో కార్యకలాపాలు నిలిపివేయాల్సి ఉంటుందని హెచ్చరించింది. దీనిపై స్పందించిన ఎక్స్ యాజమాన్యం, ఈ ఏడాది జనవరిలో భారీ ప్రక్షాళన చేపట్టింది. అధికారిక లెక్కల ప్రకారం.. నిబంధనలు ఉల్లంఘించిన 600కు పైగా ఖాతాలను శాశ్వతంగా బ్లాక్ చేయడంతో పాటు, సుమారు 3500కు పైగా అడల్ట్ పోస్టులను తొలగించింది. ఎక్స్ ప్లాట్‌ఫారమ్ ఇటీవల తన పాలసీలో కీలక మార్పులు చేసింది. 'కన్సెన్సువల్ అడల్ట్ కంటెంట్' (పరస్పర అంగీకారంతో కూడిన అశ్లీల కంటెంట్) ను అధికారికంగా అనుమతిస్తూ నిర్ణయం తీసుకుంది. అడల్ట్ కంటెంట్ క్రియేటర్ల ద్వారా ప్లాట్‌ఫారమ్‌కు భారీగా యూజర్ ట్రాఫిక్ రావడంతో పాటు సబ్‌స్క్రిప్షన్ ఆదాయం లభిస్తోంది. అందుకే దీనిని పూర్తిగా నిషేధించడానికి ఎక్స్ సిద్ధంగా లేదనడంలో సందేహం లేదు. అయితే.. 18 ఏళ్ల లోపు యువతకు, తమ ప్రొఫైల్‌లో పుట్టిన తేదీ పేర్కొనని వారికి ఈ కంటెంట్ కనిపించకుండా 'ఏజ్ గేటింగ్' అనే సాంకేతికతను అమలు చేస్తోంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి మెటా ప్లాట్‌ఫారమ్‌లు నిబంధనల విషయంలో ఎక్స్ కంటే కఠినంగా ఉన్నాయని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ఒక అసభ్యకర అకౌంట్‌ను బ్లాక్ చేస్తే, అదే పేరుతో లేదా వేరే ఐడీతో మరో పది అకౌంట్లు పుట్టుకొస్తున్నాయి. ఇది ఒక సవాలుగా మారింది. టెక్నాలజీ మారుతున్న కొద్దీ అశ్లీలత కొత్త రూపాలు సంతరించుకుంటోంది. కేవలం కంపెనీల సెన్సార్‌షిప్‌పైనే ఆధారపడకుండా, వినియోగదారులు కూడా అవగాహనతో ఉండాలి. అసభ్యకర కంటెంట్‌ను చూసిన వెంటనే రిపోర్ట్ చేయడం, సెట్టింగ్స్‌లో సెన్సిటివ్ కంటెంట్ కంట్రోల్ ఉపయోగించడం ద్వారా కొంతవరకు ఈ ముప్పును అరికట్టవచ్చు. ప్రభుత్వం కూడా ఐటీ చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. సోషల్ మీడియా యాజమాన్యాలు అశ్లీల కంటెంట్‌ను అరికట్టడానికి కేవలం నిబంధనలు విధించడమే కాకుండా, టెక్నాలజీ, హ్యూమన్ వర్కర్ల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవాలి. మల్టీ-లేయర్డ్ ఏఐ అల్గారిథమ్స్ ద్వారా అప్‌లోడ్ అయ్యే ప్రతి వీడియోను స్కాన్ చేసి, అసభ్యకరంగా ఉంటే ఆటోమేటిక్‌గా రిజెక్ట్ చేయాలి. ముఖ్యంగా ఏఐని మోసం చేసేలా వాడే ఫిల్టర్లు, కోడ్ లాంగ్వేజ్‌లను గుర్తించేలా అల్గారిథమ్‌లను నిరంతరం అప్‌డేట్ చేయాలి. కేంద్రీకృత ఏజ్ వెరిఫికేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టి, కేవలం ఆధార్ లేదా అధికారిక గుర్తింపు కార్డుల ద్వారా వయస్సు నిర్ధారణ వారికే సున్నితమైన కంటెంట్ కనిపించేలా చూడాలి. డీప్‌ఫేక్ కంటెంట్‌ను గుర్తించే వాటర్ మార్కింగ్ టెక్నాలజీని వాడాలి. పదేపదే నిబంధనలు ఉల్లంఘించే వారిని డివైస్ లెవల్ బ్యాన్ చేయడం ద్వారా కొత్త వచ్చే రిపోర్ట్‌లపై స్పందించడానికి హ్యూమన్ మోడరేషన్ టీమ్‌ను పెంచాలి. ఆదాయం కంటే సామాజిక బాధ్యతకే ప్రాధాన్యతనిస్తూ, అశ్లీల కంటెంట్ వచ్చే అడ్వర్టైజ్‌మెంట్ ఆదాయాన్ని నియంత్రించినప్పుడే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

# ఊరి బడిని కాపాడుకుందాం.

### -యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పిలుపు.

బద్వేలు , పేదలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందాలంటే ఊరి బడిని కాపాడుకోవాల్సిందేనని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పేర్కొన్నారు. పోరుమామిళ్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం-ఊరి బడిని కాపాడుకుందాం" అనే నినాదంతో యుటిఎఫ్ పోరుమామిళ్ల మండల అధ్యక్షులు బి.ఈశ్వరరావు అధ్యక్షతన ప్రాంతీయ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోన్ముఖాభివృద్ధికి పాటుపడుతూ, అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలు నేడు పాలకుల విధానాల ఫలితంగా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే లక్ష్యంగా హామీలిస్తున్న పాలకవర్గాలు గద్దెనెక్కాక హామీలను విస్మరిస్తూ ప్రభుత్వ విద్యను ప్రమాదం లోకి నెడుతున్నారన్నారు. సేవా రంగమైన ప్రభుత్వ బడుల నిర్వహణ బాధ్యతల నుండి పాలకులు క్రమేపి తప్పుకుంటున్నారని ఆరోపించారు. గతంలో వైసిపి ప్రభుత్వం జీవో 117 ను ప్రవేశపెట్టి, పాఠశాలల విలీనం పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా మార్చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వ విధానాన్ని అప్పటి ప్రతిపక్ష హోదాలో తప్పు పట్టిన కూటమి పెద్దలు, తాము అధికారంలోకి రాగానే 117 జీవోను రద్దుచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తామని ప్రగల్భాలు పలికారని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం జీవో 117 ను పాక్షికంగా రద్దుచేసి, దాని స్థానంలో జీవో 20 ని అమలు చేశారే తప్ప విధానాల్లో మాత్రం ఏ మార్పు లేదన్నారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ లాంటి సంస్థలతో చేసుకున్న ఒప్పందాల మేరకే ప్రభుత్వ రంగాన్ని ఉద్దేశపూర్వకంగా పాలకులు నిర్వీర్య పరుస్తున్నారని ఆయన ఆరోపించారు. సాల్ట్ పథకం అమలులో భాగంగా ప్రపంచ బ్యాంకు నుండి 1750 కోట్లు అప్పు తీసుకున్న ప్రభుత్వం, వారితో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రభుత్వ విద్యకు పాడె కట్టేందుకు ప్రయత్నిస్తున్నదని తీవ్రంగా విమర్శించారు. బోధనేతర కార్యక్రమాల పేరుతో పేద విద్యార్థులకు విద్య అందకుండా ప్రభుత్వం చేసే కుట్ర అందులో భాగమేనన్నారు. సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యను నిర్వీర్య పరుస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. పాలకుల విధానాల ఫలితంగా రాష్ట్రంలో 17వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పేదల పట్ల మక్కువ లేని పాలకవర్గాలు కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ కార్పొరేట్ విద్యకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారన్నారు. ప్రభుత్వ బడులు మూతపడితే పేద, బడుగు, బలహీనవర్గాలు విద్యకు దూరమవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడులను కాపాడుకుంటూ పేదలకు నాణ్యమైన విద్యను అందించేందుకు యుటిఎఫ్ కృషి చేస్తున్నదని అందులో భాగంగానే "ఊరిని కాపాడుకుందాం" అనే నినాదంతో యుటిఎఫ్ కార్యాచరణ ప్రారంభించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ బడిని కాపాడుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లావ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తున్నామని, ఫిబ్రవరి మాసం నుండే విద్యార్థుల ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించమని, విద్యార్థుల తల్లిదండ్రుల చైతన్య పరచడంతో పాటు, మేధావుల, విద్యావేత్తల, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఊరి బడిని కాపాడుకునేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, యుటిఎఫ్ శ్రేణులు ఊరి బడి కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

# జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ బాలసౌరి

### ప్రజల కోసం నిలబడే ప్రతి ఒక్కరూ ఉద్యములే..

### ఉద్యమి కార్యక్రమం జనసేన పార్టీ చరిత్రలో మైలురాయిగా నిలుస్తుంది..

గుడివాడ ,జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంను రాజేంద్ర నగర్ పూర్ణచంద్రరావు కమిటీ హాల్ నందు ఉద్యమి కార్యక్రమము ను గుడివాడ జనసేన పార్టీ బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనసేన నాయకులు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి విచ్చేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీ బాలసౌరి మాట్లాడుతూ కొన్ని ఉద్యమాలు మాత్రం అధికారానికి మించి సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో పుడతాయి. అలాంటి ఉద్యమాల్లో ఒకటి జనసేనపార్టీ. ఈ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయాన్ని ప్రజా సేవగా చూడాలని తెలిపారు. ఒక ఉద్యమంలో తన వంతు పాత్ర పోషిస్తూ సమాజానికి మేలు చేసే వ్యక్తినే ఉద్యమి అంటారు అని తెలిపారు. జనసేన పార్టీలో కేవలం నాయకులే కాదు, గ్రామాల్లో పనిచేసే కార్యకర్తల నుండి పార్టీ అధినేత వరకు అందరూ ఉద్యములుగానే పరిగణించబడతారు. ఓటు వేసే ఓటర్ అయినా, సేవా కార్యక్రమాల్లో పాల్గొనే యువకుడు అయినా, సమస్యలపై స్పందించే కార్యకర్త అయినా ? ప్రజల కోసం నిలబడే ప్రతి ఒక్కరూ ఉద్యములే.. పార్టీ తరపున నాయకత్వ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. సమాజ సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారంలో పాల్గొనేలా సభ్యులను తీర్చిదిద్దడం ఈ శిక్షణ లక్ష్యం అని అన్నారు.. ప్రమాదవశాత్తూ మరణం సంభవిస్తే ?5 లక్షల బీమా. రెండు కళ్ళు లేదా రెండు చేతులు లేదా రెండు కాళ్లు కోల్పోతే ?5 లక్షల బీమా. ఒక కన్ను లేదా ఒక చేయి లేదా ఒక కాలు కోల్పోతే ?2.5 లక్షల బీమా. ప్రమాదవశాత్తూ పూర్తి వైకల్యం కలిగితే ?5 లక్షల బీమా అని అదే కాకుండా ప్రమాదంలో గాయపడిన కార్యకర్తలకు ?50,000 వరకు వైద్య చికిత్స బీమా కూడా అందిస్తారు అని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, జనసేన నాయకులు సందు పవన్, పాలంకి సారధి, జనసేన పార్టీ వీర మహిళలు, జనసేన నాయకులు పాల్గొన్నారు..

# లక్ష్మీ పాలెం లో నేత్రపర్వంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి కల్యాణం

### పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు ఏనుగు వాహనంపై శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారు భక్తులకు దర్శనం

బద్వేలు , బద్వేలు మండలంలోని లక్ష్మీపాలెం గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీవారు భక్తులకు దర్శనమిచ్చారు ఆలయ కమిటీ వారు భక్తుల దర్శన అనంతరం గ్రామోత్సవాన్ని మంగళ వాయిద్యాల నడుమ వైభవోపేతంగా నిర్వహించారు సాయంత్రం వేలాదిమంది భక్తులు తరలివచ్చి ఆలయంలో శ్రీవారి మూలవిరాటును దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామంలో కొలువుదీరిన పలు ఆలయాలను సందర్శించి స్వామి దర్శనం చేసుకున్నారు రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉన్న బద్వేల్ పెద్ద చెరువును సందర్శించి మట్టి రాజుల కాలంలో నిర్మించిన పెద్ద చెరువు చిన్న తోము పెద్ద తూము కట్టడాలను పరిశీలించి ఆశ్చర్యపోయారు ఇంతటి అద్భుత కట్టడాలు లక్ష్మీ పాలెం గ్రామ పరిసరాలలో ఉండడం చాలా గొప్ప విషయమని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు ఆలయ కమిటీ వారు గాధల సహకారంతో దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు రాత్రి తీర్థప్రసాదాలను పంపిణీ లేచారు రాత్రి 9 గంటలకు శ్రీదేవి భూదేవి సమ్మేసంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా జరిగింది ఆలయ ప్రధాన అర్చకులు మొగదలై భారద్వాజు మొగదలై శ్రవణ్ నేతృత్వంలో వేద పండితులు స్వామివారి కల్యాణాన్ని వేలాదిమంది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా మంత్రోచ్ఛారణల మధ్య వేదమంత్రాల మధ్య జరిపించారు వేదాంతాచార్యులు గారి కుమారుడు నరసింహచార్యులు కుటుంబం వారు శ్రీవారి తరుపున కళ్యాణానికి పీటల మీద కూర్చోగా కన్యాదాత సాంఘ్య వరులు తిరువెంగళపురం గ్రామానికి చెందిన పూలుచెర్ల గురవయ్య భార్య నర్సమ్మ కుటుంబం వారు కూర్చుని శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం వైభవోపేతంగా జరిపించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు దాతల సహకారంతో హైదరాబాదుకు చెందిన కళాకారులతో నిర్వహించిన పాట కచేరి భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నది కళ్యాణ అనంతరం భక్తులు స్వామివారికి చదివింపులు చదివించి తమ భక్తిని చాటుకున్నారు అనంతరం గజ వాహనంపై శ్రీవారిని అలంకరించి భక్తుల దర్శన మంత్రం బ్రహ్మోత్సవం నిర్వహించారు వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఆలయ కమిటీ వారు వాలంటీర్లు బద్వేల్ పట్టణ పోలీసు వారు బందోబస్తు నిర్వహించి అందరికీ స్వామివారి దర్శనం కలిగేలా చూశారు గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు నూతనంగా తయారు చేసిన రథం పై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారు ఆసీనులై రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగుతోందని రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులు స్వామివారి రధాన్ని లాగితే వారికి కష్టాలు తొలగిపోయి సుఖ సంతోషాలు సిరి సంపదలు చేకూరుతాయని వేద పండితులు భక్తులకు విన్నవించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సత్య సంజీవ కుమార్ ఆలయ ధర్మకర్తలు కర్ణమడకల బీనా మెంటా ప్రసన్న కిరణ్ కుమార్ నల్లి వీరమ్మ సంపతి వెంకటసుబ్బయ్య ఆనుగొంది ఓబులేసు మద్యారి లక్ష్మమ్మ ఉంటే చిన్న పీరయ్య నాగయ్య గారి సిద్ధమ్మ ఈవో రామలింగారెడ్డి పలు శాఖల అధికారులు పట్టణ పోలీసు అధికారులు వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## కోనేరు సెంటర్లో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కేంద్రం ప్రారంభం

మచిలీపట్నం ,జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు ఏర్పాటు చేసిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత నమోదు కేంద్రాన్ని జనసేన పార్టీ ఇంచార్జ్ డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ ప్రారంభించారుఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు కోనేరు సెంటర్ లో ఏర్పాటు చేసిన కేంద్రం నియోజవర్గంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని సభ్యత నమోదు 400 రూపాయలతో 5.లక్షల రూపాయల ప్రమాద బీమా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలో ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు వ్యక్తుల వారి కుటుంబ సభ్యులకు 10 లక్షల రూపాయలు బీమా పరిహారం అందించడం జరిగిందన్నారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు మాట్లాడుతూ కోనేరు సెంటర్ లో మార్చి 10 వరకు ఈ కేంద్రం నడుస్తుందని 34 పంచాయతీలు 50 డివిజన్ ల మచిలీపట్నం నియోజవర్గ ప్రజల సౌకర్యార్థం కోనేరు సెంటర్ వేదికగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు గడ్డం రాజు తెలిపారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆధార్ కార్డు నామిని ఆధార్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో 400 రూపాయలు చెల్లించి ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకువచ్చుని గడ్డంరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు దేవాలయ చైర్మన్ గంపల భవాని, దేవనూరు వీరబాబు నీటి సంఘం అధ్యక్షులు శాయన శివయ్య, యూత్ అధ్యక్షులు కూనప రెడ్డి ప్రసాద్,ఇన్చార్జులు పినిశెట్టి వేణు,గంపల కృష్ణ, ఈవనమణి బాబు,మంత్రి పృద్వి, కొల్లపల్లి గణేష్, రమేష్,రామ్ జ్యోతి, త్రిపురారితరుణ్, పి కోటి నాగులు,నూకల సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు

## విజయవాడ దుర్గమ్మ సన్నిధిలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి :05రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని చంద్రబాబు నాయుడు మరో 20 ఏళ్లు ముఖ్యమంత్రిగా ప్రజలకు సుపరిపాలన అందించాలని కోరుకున్నట్లు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. విజయవాడకనకదుర్గమ్మ ఆలయంలో గురువారం పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,నియోజవర్గ కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు,నాయకులతో కలసి దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మరో 20 ఏళ్లు ప్రజలకు సుపరిపాలన అందించాలని దుర్గమ్మను కోరుకున్నట్లు తెలిపారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం లో సంక్షేమం , అభివృద్ధినీ రాష్ట్రానికి రెండు కళ్లులా అమలు చేస్తున్నారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు అంతా మంచి జరగాలని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు విజయవాడ కనకదుర్గమ్మను కోరుకున్నారు.

## తిరునాళ్లలో రికార్డింగ్ డ్యాన్సులు

### మండిపడుతున్న భక్తులు

పల్నాడు..క్రోసూరు మండలం తాళ్ళూరు గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తిరునాళ్ళు లో రికార్డింగ్ డాన్సులు హల్చల్ చేశాయి. రికార్డింగ్ డాన్సులు వేదిక పై తెలుగు దేశం జెండాలు రెపరెపలాడాయి. రికార్డింగ్ డాన్స్ ల పై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు . దేవుడి కార్యక్రమాల పేరుతో మహిళల పై చిందులు వేయడం పై స్థానికులు మండిపడ్డారు. రికార్డింగ్ డాన్సులు జరుగుతున్నా పోలీసుల చోద్యం చూస్తూ ఉండటం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రికార్డింగ్ ల పై ప్రభుత్వం నిషేధించానా విష సంస్కృతి కి బీజం వేస్తున్నారని భక్తుల వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## దొంగిలించిన నగదు గంటలో స్వాధీనం

ఏలూరు ,బస్సులో నగదు పోగొట్టుకున్న వృద్ధుడికి, ఏలూరు టూ టౌన్ పోలీసులు గంట వ్యవధిలో ఆ నగదును తిరిగి వృద్ధుడికి అప్పగించారు. దెందులూరు మండలం, కొవ్వలి గ్రామానికి చెందిన నందిగం శ్రీకృష్ణ సౌందర్య భగవాన్, తన భార్యతో కలిసి ఈరోజు ఉదయం ఏలూరు పాత బస్టాండ్ లో సత్తుపల్లి బస్సు ఎక్కారు. వృద్ధుడి పక్కనే ఉన్న ఓ గుర్తు తెలియని వ్యక్తి వృద్ధుడు భగవాన్ ప్యాంటు జేబులో ఉన్న 50 వేల నగదును అపహరించి పరారయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న వృద్ధుడు భగవాన్ వెంటనే ఏలూరు టూ టౌన్ పోలీసులను ఆశ్రయించాడు. వెంటనే సిఐ అశోక్ కుమార్, ఎస్ఐ మధు వెంకట రాజు, సిబ్బందితో కలిసి దొంగిలించిన వ్యక్తిని గుర్తించి, ఆ నగదును బాధితుడికి అప్పగించారు. పోగొట్టుకున్న నగదును గంట వ్యవధిలో తిరిగి అప్పగించిన పోలీసులకు వృద్ధుడు భగవాన్ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

# మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వ తేదీ వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ

**ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు**
**ఒక్క అవాంఛనీయ సంఘటన జరగకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి**
**పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్ వంటి వసతులన్నీ సక్రమంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**




కర్నూలు, మార్చి 05 (శ్రీచక్ర): ఈ నెల 16 నుండి ఏప్రిల్ 1 వ తేదీ వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ లో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని, ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా జరగకుండా పకడ్బందీగా పరీక్షలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలన్నారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులు ఉదయం 9 గంటలకే సెంటర్లు చేరుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇన్విజిలేటర్లు, విద్యార్థులు ఎవరూ పరీక్షా కేంద్రం లోపలికి ఫోన్లు తీసుకురాకూడదన్నారు. ఎగ్జామినేషన్ సెంటర్ లలో పాత సామాన్లు లేకుండా గదులను శుభ్రంగా ఉంచాలని, విశాలంగా, మంచి గాలి, వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు. పిల్లలు కింద కూర్చుని పరీక్షలు రాసే పరిస్థితి ఉండకూడదని, అన్ని సెంటర్ లలో బెంచీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఇఓ ను ఆదేశించారు. కింద కూర్చుని పరీక్షలు రాసే పరిస్థితి ఉండకూడదని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని కలెక్టర్ ఆదేశించారు. గదుల బయట హాల్ టికెట్ నంబర్లు స్పష్టంగా, పెద్ద అక్షరాలతో కనిపించేలా ప్రింట్ తీసి అతికించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్



మరియు సిట్టింగ్ స్క్వాడ్స్ తనిఖీల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు ఉండాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర 144 సెక?షన్ అమలు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వంద మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ షాప్ సెంటర్లు మూయించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. 34 పోలీస్ స్టేషన్ లను స్టోరేజ్ పాయింట్ లుగా గుర్తించడం జరిగిందని, పరీక్ష సమయం పూర్తి కాగానే ఆన్సర్ షీట్ లు పోస్టాఫీస్ కి చేరే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డిఈఓ సుధాకర్ మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో రెగ్యులర్ కింద 33,796, ప్రైవేట్ కింద 1975 విద్యార్థులు మొత్తం 35,771 మంది హాజరు కానున్నారన్నారు. 160 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 8 కేంద్రాలను సమస్యాత్మక పరీక్ష కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని కలెక్టర్ కు వివరించారు.సమావేశంలో డి ఎమ్ హెచ్ ఓ డా.భాస్కర్ రాజు, డి పి ఓ భాస్కర్, డిటిసి శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం చెత్త సేకరణలో ప్రజలే కీలకం నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, మార్చి 5 (శ్రీచక్ర): నగరంలో వంద శాతం చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రజలు సైతం బాధ్యతగా తమ వంతు సహకారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, ఇంటింటి చెత్త సేకరణ, వాహనాల జీపీఎస్ ట్రాకింగ్, మరమ్మత్తుల అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరాన్ని గార్బేజ్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తున్నామని, ఇందులో ప్రజల సహకారం ఎంతో కీలకమన్నారు. చెత్త సేకరణలో ఎలాంటి లోపం లేకుండా పారిశుద్ధ్య నిర్వహణలో పర్యవేక్షణ బాధ్యతలో ప్రజలు సైతం భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. నగరంలోని 489 మైక్రో ప్యాకెట్లు ఉండగా, తొలిదశగా 387 మైక్రో పాకెట్ల పరిధిలో గోడలపై పెయింటింగ్ రూపంలో పారిశుద్ధ్య సిబ్బంది వివరాలు రాయించే ప్రక్రియ పూర్తైందన్నారు. ప్రతి మైక్రో ప్యాకెట్ పరిధిలో ఒకచోట 5x3 సైజులో సంబంధిత ఏరియా శానిటేషన్ వర్కర్, సెక్రటరీ, ఇన్స్పెక్టర్ వివరాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వాటిని ప్రజలు తమ ఫోన్లలో ఫీడ్ చేసుకుని, పారిశుద్ధ్య సమస్యలపై వెంటనే పరిష్కారం పొందగలరని సూచించారు.కాన్ఫరెన్స్‌లో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, కార్యదర్శి నాగరాజు, డీఈఈ పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మాజీ సర్పంచ్ మోమిన్ అక్తర్ బీనీ పరమార్శించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



హైదరాబాద్, మార్చి 5 (శ్రీచక్ర): నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబాన తల్లి మోమిన్ అక్తర్ బి నీ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పరమార్శించారు. హైదరాబాద్ లోనీ సింధు హాస్పిటల్ లో ఆత్మకూరు మాజీ సర్పంచ్ మోమిన్ అక్తర్ బికి మేజర్ సర్జరీ జరిగింది. విషయం తెలుసుకున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానతో కలిసి గురువారం ఆసుపత్రిలో ఆమెను పరమార్శించి, ఆసుపత్రి వైద్యులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడి మోమిన్ అక్తర్ బి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయతీకి మోమిన్ ఉసెన్ సా, మోమిన్ జిలాని సుధీర్ఘంగా సర్పంచ్ లుగా పనిచేశారు. మహిళా రిజర్వేషన్ కావడంతో మాజీ సర్పంచ్ జిలాని భార్య మోమిన్ అక్తర్ బిని సర్పంచ్ గా పోటీ చేయించి గెలిపించారు. ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయతీ చరిత్రలో మోమిన్ కుటుంబం సుమారు 50 ఏళ్లు గ్రామ సర్పంచ్ గా పాలన చేయడం ఒక చరిత్ర. మేజర్ ఆపరేషన్ అనంతరం కోలుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశాభావం వ్యక్తం చేస్తూ అమ్మ ఆరోగ్యం బాగుంటుంది అని కూతురు మోమిన్ షబానాకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మనో ధైర్యం చెప్పారు.

## దివ్యాంగులకు పదివేలు ఆర్థికసాయం, బట్టలు అందజేత...




కోట :మార్చి 5 (శ్రీ చక్ర):కోట మండలం విద్యానగర్ శ్రీనివాస స్కూల్ నందు నెల్లూరు స్వర్ణ దీపం చారిటబుల్ ట్రస్ట్ వారికీ బట్టలు,పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.యాంకర్ వాయిస్శ్రీనివాస విద్యాస్కూల్ లో స్వర్ణదీపం చారిటబుల్ ట్రస్ట్ (వృద్ధులు,వికలాంగులు, ఆనాథలు )ఆశ్రమం వారికీ వారి స్కూల్ తరపున ఉపాధ్యాయులు, విద్యార్థుల సహృదయంతో వారికీ బట్టలు,పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని శ్రీనివాస విద్యాసంస్థల చైర్మన్ నీలం.సురేంద్ర రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.సహాయం అందించిన ఉపాధ్యాయులకు ,విద్యార్థుల కి వారి తల్లితండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

### కొత్తబుర్జులో సభ స్థలం, హెలిప్యాడ్ పనుల పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి





డోన్, మార్చి 5 (శ్రీచక్ర): ఈ నెల 9వ తేదీన డోన్ మండలం కొత్తబుర్జు గ్రామంలో నిర్వహించనున్న నూతన పట్టాదారుల పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేయనున్న సందర్భంగా పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి రాకను దృష్టిలో ఉంచుకుని హెలిప్యాడ్ నిర్మాణ పనులు అధికారులు మరియు సిబ్బంది పర్యవేక్షణలో చురుకుగా సాగుతున్నాయి.ఈ నేపథ్యంలో గురువారం కార్యక్రమం జరుగనున్న ప్రదేశాన్ని పరిశీలించిన డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ,యువనాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డిలు హెలిప్యాడ్ నిర్మాణ పనుల పురోగతిని, సభా ప్రాంగణ ఏర్పాట్లను మరియు భద్రతా ఏర్పాట్లను అధికారులతో కలిసి సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రాకపోకల ఏర్పాట్లు, తాగునీటి సదుపాయం, పారిశుధ్యం, పార్కింగ్ వంటి అన్ని మౌలిక సదుపాయాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే కార్యక్రమానికి భారీగా ప్రజలు హాజరయ్యే అవకాశమున్నందున భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. డోన్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి పర్యటన ఒక ముఖ్యమైన సందర్భంగా భావిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పార్టీ నాయకులు కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు డిపిఓ కార్యాలయంలో ఉత్సాహంగా ఆటల పోటీలు




కర్నూలు, మార్చి 5 (శ్రీచక్ర): అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మహిళల్లో ఐక్యత, ఆత్మవిశ్వాసం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే ఉద్దేశంతో కర్నూలు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా పర్యవేక్షణలో ఈరోజు డిపిఓ కార్యాలయ సిబ్బందికి ప్రత్యేకంగా ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని (టగ్ ఆఫ్ వార్ షాట్ పుట్ త్రో బాల్/టెన్నికాయిట్ , మ్యూజికల్ చెయర్స్ ( వంటి ఆటలలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలు సిబ్బందిలో ఉత్సాహాన్ని పెంపొందించడమే కాకుండా పరస్పర సహకారం మరియు స్నేహభావాన్ని పెంపొందించడానికి దోహదపడినట్లు అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా తెలిపారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ మహిళల సాధికారతకు, వారి ఆరోగ్యం మరియు సంతోషానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో మరిన్ని అవగాహన కార్యక్రమాలు మరియు పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మినిస్టీరియల్ సిబ్బంది, ఆర్ ఐ నారాయణ మరియు ఆర్ ఎస్ ఐ లు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఈ ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే లో మెరుగైన ఫలితాలు సాధించాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




కర్నూలు, మార్చి 05 (శ్రీచక్ర): స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే లో గత ఏడాది వచ్చిన ర్యాంక్ కంటే ఈసారి మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో స్వచ్ఛ సర్వేక్షణ్ మార్గదర్శకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ లో నిర్దేశించిన 10 ఇండికేటర్ లలో భాగంగా విజిబుల్ క్లీన్లినెస్, శానిటేషన్, సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్, పారిశుధ్య సౌకర్యాలు (ంఇఇవబబ బినీ బజీనితిబిజీబితినీని), వాటర్ మేనేజ్మెంట్, ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలను వంద శాతం సాధించాలని ప కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. పట్టణాలు, కర్నూలు నగరం లో శానిటేషన్ ను మరింత మెరుగుపరుచాలన్నారు. ప్రతి దుకాణం వద్ద తడి మరియు పొడి చెత్త కోసం రెండు వేర్వేరు డబ్బాలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణ వంద శాతం జరిగేలా చూడాలన్నారు. ఫుట్‌పాత్ మరమ్మతులు, పట్టణ సుందరీకరణ పనులలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, గూడూరు మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 8 వ తేదీన జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




కర్నూలు, మార్చి 5 (శ్రీచక్ర): మార్చి 8 వ తేదీన జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లో మహిళా దినోత్సవ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పారిశ్రామిక వేత్తలు, వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళలకు ప్రశంసా పత్రాలు అందచేసి సన్మానించాలన్నారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖలకు లబ్ధిదారులైన మహిళలకు యూనిట్ల ఏర్పాటు, రుణాల మంజూరుకు సంబంధించి మెగా చెక్ అందచేయాలన్నారు. లక్ష మంది లక్షాధికారుల్లో భాగంగా జిల్లాలో 3 వేల మంది మహిళా వ్యాపార వేత్తలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించి ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మార్చి 8 వ తేదీన ఆదోని లో వన్ స్టాప్ సెంటర్ ను ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభం చేస్తారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, జిల్లాలో మహిళా దినోత్సవ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశం లో డిఆర్డిఏ పిడి రమణారెడ్డి మెప్మా పిడి శ్రీనివాసులు ఐసిడిఎస్ పిడి విజయ, ఇండస్ట్రీస్ జిఎం అశోక్ కుమార్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులసీదేవి పాల్గొన్నారు.

# సిఐ సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా గర్భిణీ కానిస్టేబుల్ శ్రీమంతం వేడుకలు



మార్కాపురం మార్చి 5 (శ్రీ చక్ర)మార్కాపురం సర్కిల్ కార్యాలయం నందు ఘనంగా సీమంతం కార్యక్రమంమార్కాపురం సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న గర్భిణీ మహిళా సిబ్బందికి గౌరవార్థం సీమంతంకార్యక్రమాన్నిమార్కాపురం సర్కిల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సుబ్బారావు గారు ముఖ్య అతిథిగా హాజరై గర్భిణీ సిబ్బందినిఆశీర్వదించారు.మార్కాపురం టౌన్ మరియు రూరల్ పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్‌ఐలు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొనికార్యక్రమాన్నివిజయవంతం చేశారు. గర్భిణీ సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ, వారి ఆరోగ్యంక్షేమంగాఉండాలనిఆకాంక్షించారు. ఈ సందర్భంగా సిబ్బంది మధ్య ఆత్మీయ వాతావరణం నెలకొని, మహిళా సిబ్బందికి ప్రోత్సాహం అందించేలా కార్యక్రమం జరిగింది

# పలు నియోజక వర్గాలకు పార్టీ పరిశీలకులను నియమించిన వైసిపి

### కొండేపి నియోజక వర్గ పరిశీలకులుగా డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్



మార్కాపురం. మార్చి 5( శ్రీ చక్ర)వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లాలోని ఆయా నియోజక వర్గాలలో పార్టీ నిర్మాణంపై దృష్టి సారించింది. అందులో భాగంగా పార్టీ రాష్ట్ర కమిటీలో ఉన్న కీలక నేతలను జిల్లాలోని పలు నియోజక వర్గాలకు పార్టీ పరిశీలకులుగా నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది.పార్టీ రాష్ట్ర సెక్రెటరీ గా ఉన్న డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్ కొండేపి నియోజక వర్గానికి పార్టీ పరిశీలకులుగానియమితులయ్యారు. ఈయన పార్టీ ఆవిర్భావం నుండి అదే పార్టీలో కొనసాగుతూ చురుకైన పాత్ర పోషిస్తూన్నారు. ఈయన ప్రధానంగా మైనారిటీ వర్గంతో పాటు ఇతర సామాజిక వర్గాల్లోకూడామంచిసౌమ్యులు గాపేరుతెచ్చుకున్నారు. అలాగే పార్టీకి వీర విధేయులుగా వుంటారని కూడా ఆ పార్టీ నాయకుల్లో అభిప్రాయం ఉండడం విశేషం.అలాగే ఈయన గత వైసిపి ప్రభుత్వ హయాంలో పార్టీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ గాను, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా కొద్ది రోజుల పాటు బాధ్యతలు నిర్వర్తించారు. దర్శి నియోజక వర్గానికి డాక్టర్ మదాసు వెంకయ్య, మార్కాపురం నియోజక వర్గానికి డాక్టర్ బత్తుల అశోక్ రెడ్డి, ఎర్రగొండ పాలెం నియోజక వర్గానికి పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి, గిద్దలూరు నియోజక వర్గానికి పార్టీ రాష్ట్ర సెక్రెటరీ గా వున్న కెవి రమణా రెడ్డి, ఒంగోలు నియోజకవర్గానికివై.వెంకటేశ్వరరావు, సంతనూతల పాడు నియోజక వర్గానికి బోట్ల రామారావు, కనిగిరి నియోజక వర్గానికి మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి అదేన్న లు నియమితులయ్యారు.నియోజక వర్గ పరిశీలకులుగా నియమితులైన వీరందరూ ఆయా నియోజక వర్గాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలతోను అలాగే జిల్లా పార్టీ అధ్యక్షులతో సమన్వయం చేసుకుంటూ మరోవైపుపార్టీరాష్ట్రకార్యాలయంతో అనుసంధానం చేసుకుంటూ ముందుకు సాగాలని పేర్కొన్నట్లు తెలిసింది.అలాగే ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వంగత20మసాలవైఫల్యాల గురించి ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేసి వారిని చైతన్య పరచాలని వైసిపి ఆ పార్టీ నాయకులకు దిశ నిర్దేశం చేసింది.

# మహిళా సాధికారత మహిళలు, పిల్లల భద్రతపై ప్రత్యేక వీడియోల ప్రదర్శన



కర్నూలు ( శ్రీచక్ర)అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మహిళలు మరియు విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో మహిళా సాధికారత మరియు మహిళల భద్రతకు సంబంధించిన ప్రత్యేక వీడియోలను ప్రదర్శిస్తున్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.ఈ సందర్భంగా గురువారం పోలీసు అధికారులు ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలోని పాఠశాలలు,కళాశాలలో విద్యార్థినులకు మహిళల సాధికారత మహిళల పిల్లల భద్రతపై ప్రత్యేక వీడియోలు ప్రదర్శన చేశారు.మహిళల హక్కులు, భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు.విద్యార్థినులు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెం. 1930 వంటి అత్యవసర సేవల గురించి కూడా జరిగే వేధింపులు, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాల నివారణపై విద్యార్థులకు సూచనలు చేశారు.

# జనాభా గణన 2027 శిక్షణా కార్యక్రమము పూర్తి





మార్కాపురం మార్చి 5( శ్రీ చక్ర)మార్కాపురం భారత ప్రభుత్వం వారు ప్రతి పది సంవత్సరాలు కి ఒకసారి జనాభా గణన నిర్వహించాల్సి ఉంది. ఇప్పటివరకు కూడానూ 2011 జనాభా లెక్కలు ప్రకారమే వివిధ రకాల ప్రభుత్వ పనులుకు వాడుతున్నారు. 15 సంవత్సరాలు తరువాత కేంద్ర ప్రభుత్వం జనాభా గణన ప్రక్రియను మార్చి, 2027 కి పూర్తీ చేసేందుకు ప్రణాళిక సిద్దం చేసింది. అందులో భాగంగా మార్కాపురం జిల్లా లోని జవహర్ నవోదయ పాటశాల నందు జిల్లాలోని తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, డిప్యూటీ తహశిల్దార్లు, సహాయ గణాంకా అధికారులు కు కేంద్రం నుండి వచ్చిన అసిస్టెంట్ డైరెక్టర్ మరియు వారి టీం 3 రోజులు పాటు శిక్షణను నిర్వహించినారు. ఏప్రిల్, 2026 నుండి ఇంటి ఇంటికి తిరిగి గణన మొదలుపెట్టబోతున్నారు. ఈ కార్యక్రమము జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అధ్యక్షతన ఈ శిక్షణా కార్యక్రమము జరిగినది. జిల్లా రెవిన్యూ అధికారి ఓబులేసు, మార్కాపురం/కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారులు ప్రభాకర్, వెంకట శివరామిరెడ్డి పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకి పెరంబలూరులో "ఈ- క్యూర్" యాప్ కు ప్రథమ బహుమతి

### తొలి ప్రయత్నంలోనే సొంతం పలువురు ప్రశంసలు

### క్యూలో నిలబడకుండా డాక్టర్లు అపాయింట్మెంట్


### యాప్ తయారీకి తను అనుభవించిన నరకయాతనే : హేమంత్





కాజులూరు, మార్చి,5( శ్రీచక్ర)వివిధ వినూత్న ప్రాజెక్టుల మధ్య తమిళనాడు రాష్ట్రలోని పెరంబలూరులో శ్రీరామకృష్ణ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన ఈవెంట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలో కాకినాడ జిల్లా కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన కేసన హేమంత్ కుమార్ పట్టాభి టీమ్ ద్వారా ఏర్పాటు చేసిన ఈ- క్యూర్ యాప్ కు అక్కడ జరిగిన ఈవెంట్లో నిర్వహించిన ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీంతో కేసన హేమంత్ కుమార్ పట్టాభి టీమ్ తొలి ప్రయత్నంలోనే ఆహూతుల మన్ననలు పొంది ప్రథమ బహుమతిని సొంతం చేసుకుంది. హేమంత్ కుమార్ పట్టాభి తమిళనాడు రాష్ట్రంలో తిరుచినాపల్లి (త్రిచ్చి)లో సమయపురంవద్ద గల ధనలక్ష్మి శ్రీనివాసన్ విశ్వవిద్యాలయంలో బిటెక్ (సిఎస్ఇ)తృతీయ సంవత్సరం విద్యార్థి .కాగా హేమంత్ టీమ్ తయారు చేసిన ఈ-క్యూర్ యాప్ ద్వారా హేమంత్ టీమ్ తయారు చేసిన హెల్త్‌కేర్ పోర్టల్ వర్చువల్ కన్సల్టేషన్లు, వేగవంతమైన ఫలితాల కోసం అల్-పవర్డ్ డయాగ్నస్టిక్స్ మరియు సజావుగా ఔషధ డెలివరీ ద్వారా ఆరోగ్య సంరక్షణకు అనుకూలమైన ప్రాప్యతను అంధిస్తుంది.ఇందులో రోగులు డాక్టర్ ప్రొఫైల్‌లను సమీక్షించవచ్చు, అపాయింట్‌మెంట్‌లను బుక్ చేసుకోవచ్చు అలాగే అల్-అసిస్టెడ్ డయాగ్నస్టిక్‌లను పొందవచ్చు.సంప్రదింపుల తర్వాత, రోగులు ఔషధ డెలివరీని ఎంచుకోవచ్చు.తక్షణ మందుల ఫైండర్, స్పెషలిస్ట్ ఫైండర్,ఆరోగ్య రికార్డుల నిర్వహణ బీమా ఏకీకరణఈ ప్లాట్‌ఫామ్ ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి, సమర్థవంతంగా, వినియోగదారు-స్నేహపూర్వకంగా చేస్తుందని టీమ్ సభ్యులు కె.హేమంత్,ఎహిమంత్, ఆర్ జయశంకర్,ఎల్ సాయి కార్తీక్ లు పేర్కొన్నారు.వర్చువల్ కన్సల్టేషన్ల ద్వారా యాక్సెస్ చేయగల ఆరోగ్య సంరక్షణను అందిస్తుందని, వినియోగదారులను ఎక్కడి నుండైనా అర్హత కలిగిన వైద్యులతో అనుసంధానిస్తుందని పేర్కొన్నారు.వైద్యులను సులభంగా కనుగొనడానికి, మందులను ఆర్డర్ చేయడానికి , వర్చువల్ సంప్రదింపులను నిర్వహించడానికి లక్షణాలతో ఆరోగ్య సంరక్షణ నిర్వహణను క్రమబద్ధీకరిస్తుందని పేర్కొన్నారు.తద్వారారోగులు ,వైద్యులకు సమయం ఆదా అవుతుందని,ఎక్కడి నుండైనా నాణ్యమైన ఆరోగ్య సంరక్షణకు ప్రాప్యతను మెరుగుపరుస్తుందని,యూజర్ అనుభవాన్ని సులభంగా రికార్డ్ చేసే యాక్సెస్‌ను మెరుగుపరుస్తుందన్నారు. ఇది ఇలా ఉండగా యాప్ తయారీకి తాను ఒకానొక సందర్భంలో డాక్టర్ అపాయింట్మెంట్ కోసం వెళ్ళి గంటలతరబడి వెయిటింగ్ చేసినా ఫలితం లేకపోవడంతో స్వయంగా తాను తోటి విద్యార్థులతో చేసిన చిన్న తొలి ప్రయత్నంలోనే ఇక్కడ ప్రథమ బహుమతి దక్కడం చాలా ఆనందంగా ఉందని హేమంత్ పేర్కొన్నారు.బుదవారం పెరంబలూరులో జరిగిన సాంకేతిక ప్రదర్శనల్లో 17 కళాశాలల నుంచి కళాశాల 270 మంది విద్యార్థులు పాల్గొన్న ఈవెంట్లో ప్రథమ బహుమతిని స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా హేమంత్ టీమ్ అందుకున్నారు.దీంతో యాజమాన్యం, యూనివర్శిటీలోఅధ్యాపకులువిద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. హేమంత్ టీమ్ సభ్యులు తల్లిదండ్రులు సైతం ఆనందం వ్యక్తం చేస్తూ, వారి కృషికి తొలి ప్రయత్నంలోనే గుర్తింపు దక్కినందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు.అలాగే సీనియర్ జర్నలిస్టు కేసన గంగరాజు కుమారుడు కె. హేమంత్ కుమార్ పట్టాభి రూపొందించిన "ఈ-క్యూర్ యాప్" ప్రదర్శనకు తొలి ప్రయత్నంలోనే గుర్తింపు తెచ్చుకున్నందుకు తనకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ముస్లిం యూత్ సొసైటీ హార్దిక సహాయం



మార్కాపురం మార్చి 5 (శ్రీ చక్ర) మార్కాపురంజిల్లాఎర్రగొండపాలెం ఉట్ల స్తంభాల వీధికి చెందిన ఆవులగాలయ్యఆరోగ్యసమస్యలతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డా షేక్ ఇస్మాయిల్ దాతల సహకారంతో పదివేల రూపాయలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలోసయ్యద్.జబీ బుల్లామూర.నారాయణరెడ్డితదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ వేదికపై తర్లుపాడు ముద్దుబిడ్డ ఔషధ శాస్త్రవేత్త డాక్టర్ బాసు వెంకటేశ్వర రెడ్డి ఘనత



మార్కాపురం మార్చి 5( శ్రీ చక్ర)మార్కాపురం తర్లుపాడు తమ ప్రాంత ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తూ, మార్కాపురం జిల్లా తర్లుపాడుకు చెందిన ప్రముఖ ఔషధ శాస్త్రవేత్త డాక్టర్ బాసు వెంకటేశ్వర రెడ్డి అంతర్జాతీయ స్థాయిలో మరోసారి మెరిశారు. నానో సాంకేతికత ఆధారిత ఔషధ పంపిణీ విధానాల్లో ఆయన చేస్తున్న పరిశోధనలు వైద్య రంగంలోకొత్తఆశలుచిగురింపజేస్తున్నాయి. పరిశోధనా రంగంలో ధ్రువతార ప్రస్తుతం కె.వి. కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న ఆయన, ఔషధాలు శరీరంలోని లక్ష్మిత అవయవాలకు అత్యంత సమర్థవంతంగా చేరేలా ఆధునిక సాంకేతికతపై విశేష కృషి చేస్తున్నారు. ఆయన సాధించిన విజయాలు ఇప్పటివరకు 140కు పైగా జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా పత్రాలను ప్రచురించారు.భారతదేశం మరియు యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే.)దేశాల్లో కలిపి 16కు పైగా మేధో సంపత్తి హక్కులను) సాధించారు.విద్యార్థుల కోసం 9 ప్రామాణిక గ్రంథాలను రచించారు. ముఖ్యంగాఆయనరాసిన"ఫార్మాస్యూటిక్స్-1"పుస్తకం ఫార్మసీ విద్యార్థుల్లో విశేష గుర్తింపు పొందింది.

# అంగన్ వాడి పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

పుంగనూరు:(విచక్షణ ప్రతినిధి) పులిచెర్ల మండలంలో ఖాళీగా ఉన్న అంగన్ వాడి పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పులిచెర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ వాణి శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కల్లూరు -3 మెయిన్ అంగన్వాడి కేంద్రంలో కార్యకర్త (ఓసి), పేరా వాండ్లపల్లి అంగన్వాడి కేంద్రంలో కార్యకర్త ( ఓసి), హెల్పర్ పోస్టులు చిగరమాకులపల్లి ( బీసీ.ఏ)చెన్నుపాటి వారి పల్లి (ఓసి), చెరుకువారిపల్లి ( ఓసి) దిగువ బెస్తపల్లి (బీసీ.ఏ), జెండా మాను వీధి (బీసీ.ఈ), కమలాపురం ( ఎస్టి), ముల్లంగి దళితవాడ (ఎస్సీ) పగడాల వారి పల్లి (ఎస్.టి), పాతపేట ( ఓసి), ఊడకమాకులపల్లి ( బీసీ.ఈ) ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అంగన్వాడి ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునేవారు పదవ తరగతి పాస్ అయి ఉండాలి, అభ్యర్థులు స్థానికంగా వివాహితులై ఉండాలి. 1-7 2025 నాటికి దరఖాస్తుతి అభ్యర్థులు వయస్సు 21 సంవత్సరాలు నుండి 35 సంవత్సరంలోపు వారై ఉండవలెను. దరఖాస్తు చేయు అభ్యర్థులు అప్లికేషన్ ఫారాలను పులిచెర్ల ఐసిడిఎస్ కార్యాలయం నందు పొంది మీ విద్యార్హత సర్టిఫికెట్లను జతపరిచి మార్చి 16వ తేదీ సాయంత్రం లోపు కార్యాలయానికి అందజేయాలని సిడిపిఓ తెలిపారు.

# పన్నులు వసూళ్ళపై కాజులూరులో స్పెషల్ డ్రైవ్

### సకాలంలో పన్నులు చెల్లించి సహకరించండి కాజులూరు ఎంపిడివో రాంబాబు





కాజులూరు, మార్చి 5 ( శ్రీచక్ర)కాజులూరు మండలంలో పన్నులు చెల్లించాల్సిన వారంతా సకాలంలో చెల్లించి సహకరించాలని కాజులూరు ఎంపిడివో జె.రాంబాబు కోరారు.ఈమేరకు ఆయన గురువారం మండల పరిధిలో పలు పంచాయతీల్లో స్థానిక కార్యదర్శులతో కలిసి పన్నుల వసూళ్లపై స్పెషల్ డ్రైవ్ చేసారు.ఈసందర్భంగా ఎంపిడివో రాంబాబు మాట్లాడుతూ జిల్లా ఉన్నతాదికారుల ఆదేశాలు మేరకు గ్రామల్లో పేరుకుపోయిన పన్నులు కోసం వసూళ్ళు ముమ్మరం చేసామన్నారు.దీంతో పన్నులు వసూళ్లలో గణనీయమైన పురోగతి నమోదైందని రోజుకు మండలపరిదిలో రెండు నుంచి మూడు లక్షల రూపాయలు వసూళ్ళు అవుతున్నట్లు పేర్కొన్నారు.ఇప్పటికే మండల పరిధిలో సుమారు 73 శాతం పన్నులు వసూలైనట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా పన్నులు చెల్లించాలని ఎంపిడివో సూచించారు.అలాగే డిప్యూటీ ఎంపీడీవోలు చక్రపాణిరావు, సత్యనారాయణమూర్తి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పన్నుల వసూళ్లపై స్థానిక అధికారులతో వసూళ్ళు ముమ్మరం చేసారు.. ఈ సందర్భంగా శెలపాక, ఆర్యవటం, గొల్లపాలెం, కాజులూరు, దుగ్గుదుర్రు, కుయ్యేరు. తదితర గ్రామాల్లో వీరు విస్తృతంగా పర్యటించారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశు ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి పన్నుల వసూళ్లు ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజలు చెల్లించే ప్రతి రూపాయి గ్రామాభివృద్ధి పనులకేవినియోగించబడుతుందని ఈసంధర్భంగా పేర్కొన్నారు. ఈ వసూళ్ళు కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు కే .ఈశ్వరి, శివకుమార్, సూర్యప్రకాష్, భాగ్యవతి, రవికుమార్, సుబ్బారాయుడు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఆల్ ఈజ్ వెల్ కోసం తాపత్రయం


గుంటూరు, మార్చి 5 ఒకటే ఎజెండా. ఒకటే లైన్. నో క్లాషెస్. కమ్యూనికేషన్ గ్యాప్స్‌కు ఛాన్సే లేదు. డెసిషన్ ఏదైనా..మ్యాటర్ మరేదైనా కలిసే నిర్ణయం తీసుకుంటాం. కలిసిగట్టుగానే ముందుకెళ్తామంటున్నారు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. కూటమి భాగస్వామ్య పార్టీల రథసారధులుగా కీలకంగా ఉన్న ఇద్దరు టాప్ లీడర్లు..వరుస పెట్టి..నెలలో ఒకటి రెండుసార్లు భేటీ అవుతుండటం సమ్‌థింగ్ స్పెషల్‌గా మారింది. ఆ ఇద్దరు వన్ టు వన్ భేటీ అయ్యారు. కూటమిలో రెండు కీలక పార్టీల అధ్యక్షులు. పైగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశంపై ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో ఇంట్రెస్టింగ్ చర్చ జరుగుతోంది. వరుస పెట్టి భేటీల వెనుక మ్యాటరేంటన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఈ మధ్య రెగ్యులర్‌గా భేటీ అవుతూ పొలిటికల్ హాట్ టాపిక్ అవుతున్నారు. అటు అసెంబ్లీ సమావేశాల్లో కలుసుకుంటున్నారు. మంత్రివర్గ సమావేశాల్లోనే పక్కపక్కనే కూర్చుంటారు. అయినా ఆ ఇద్దరు ప్రత్యేకంగా భేటీ అవుతుండటం కూటమి నేతల్లో, జనాల్లో తెలియని క్యూరియాసిటీని పెంచేస్తోంది.బాబు, పవన్ ఇద్దరూ రోజంతా అసెంబ్లీలో కనిపిస్తున్నారు. అటు మంత్రివర్గ భేటీలో కూడా కలిసే ఉంటారు. నెక్స్ట్ డే స్పెషల్‌గా వన్ టు వన్ భేటీ అవుతున్నారు. అలా వన్ టు వన్ భేటీ జరిగిందంటే ఏదో కీలక అంశాలపై డిస్కస్ చేస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఈ మధ్యలో జరిగిన రాజకీయ పరిణామాల మీదనే ఈ ఇద్దరు చర్చించి ఉంటారని అంటున్నారు.ఈ మధ్యే బాబు, పవన్ భేటీ జరిగింది. కల్తీ నెయ్యి ఇష్యూతో పాటు..పలు అంశాలపై డిస్కస్ చేశారు. ఆ తర్వాత కూటమి పార్టీల కంబైన్డ్ ప్రెస్‌మీట్ పెట్టి సంకేతాలు ఇవ్వగలిగారు. నెల రోజుల వ్యవధిలోనే మరోసారి బాబు, పవన్ సమావేశం జరిగింది. అది కూడా ఓవైపు అసెంబ్లీ సమావేశాలు నడుస్తుండగా బాబు, పవన్ సమావేశానికి ముందు ఏదో ఒక ఇష్యూ జరుగుతూనే ఉంది. ఆ టాపిక్ మీదే వారి భేటీలో డిస్కషన్ జరిగినట్లు ప్రచారం నడుస్తోంది.ఈ మధ్య ఒంగోలు కూటమి రాజకీయం హాట్ టాపిక్‌గా మారింది. టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, జనసేన నేత, మాజీమంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి మధ్య కోల్డ్‌వార్ మరోసారి రచ్చకెక్కింది. సవాళ్లు, ప్రతి సవాళ్లతో తగ్గేదేలే అంటున్నారు ఆ ఇద్దరు లీడర్లు. సేమ్‌టైమ్ అక్కడక్కడ జనసేన, టీడీపీ యాక్టివిస్టుల మధ్య ఇన్‌సైడ్ వార్ కొనసాగుతోంది. పైస్థాయిలో చంద్రబాబు, పవన్ మధ్య మంచి అండర్ స్టాండింగ్ ఉన్నా..గ్రౌండ్ లెవెల్‌లో ఎక్కడో ఓ చోట క్లాషెస్ రచ్చకెక్కుతుండటం కూటమికి హెడెక్‌గా మారాయి. ఈ ఇంటర్నల్ వార్‌కు ఎప్పటికప్పుడు చెక్ పెట్టేందుకు ప్రయత్నించే క్రమంలోనే చంద్రబాబు, పవన్ భేటీలో కీలక డెసిషన్ తీసుకున్నట్లు చెప్పుకుంటున్నారు.కూటమిలో రెండు పార్టీల క్యాడర్ నుంచి మొదలెట్టి లీడర్ల దాకా అంతా కలసికట్టుగా ఉండాలని టీడీపీ, జనసేన చీఫ్‌లు ఎప్పటికప్పుడు కోరుతూనే ఉన్నారు. ఏ ఇబ్బందులు, సమస్యలు ఉన్నా కూర్చుని సర్దుబాటు చేసుకోవాలని చెబుతున్నారు. అలకలు, అసంతృప్తులు సహజం..వాటిని పెద్దవి చేయకుండా సాఫీగా పరిష్కారం చేసుకోవాలని కూడా సజెస్ట్ చేస్తున్నారు. అయినా కొంత గ్యాప్ అయితే అక్కడక్కడ కొనసాగుతోంది. వాటికి ఎలా చెక్ పెట్టాలనేది టాప్ ప్రయారిటీగా తీసుకోవాలని అనుకుంటున్నారు.ఇప్పటికే అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిపోవడం..కూటమి పార్టీల మధ్య క్లాషెస్ వైసీపీకి అడ్వాంటేజ్‌గా మారే ప్రమాదం ఉండటంతో వీలైనంత త్వరగా అంతా సెట్‌రైట్ చేయాలని భావిస్తున్నారట. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో జరిగిన భేటీ ఏకంగా రెండు గంటలకు పైగా సాగింది. పాలనాపరమైన అంశాల నుంచి రాజకీయ అంశాల దాకా చర్చకు వచ్చాయని చెబుతున్నారు. ఏపీలో విపక్ష వైసీపీ వ్యవహార శైలి, మండలిలో ఛైర్మన్ తీరు..రాజ్యసభ సీట్లపై కూడా చర్చ జరిగిందని అంటున్నారు.ఏపీలో ఇంకా కొన్ని కీలక నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. తొందరలోనే నాలుగు రాజ్యసభ సీట్లు ఖాళీ అవుతున్నాయి. వీటిపై కూడా డిస్కస్ చేసినట్లు తెలుస్తోంది. టీడీపీకి రెండు, బీజేపీ, జనసేనకు చెరో రాజ్యసభ సీటు అన్నది ఐదారు నెలలుగా ప్రచారం జరుగుతోంది. ఈ సీట్ల కోసం ఎంతో మంది ఆశావహులు ఉన్నారు. అయితే ఎవరిని నామినేట్ చేయాలన్నది చర్చించి ఉండే అవకాశం ఉంది. ఇక అసెంబ్లీ సెషన్ ఈ నెల 7వ తేదీతో ముగియనుంది. దాంతో ఈ సమావేశాలు ముగిసేలోపు చేపట్టాల్సిన వ్యూహంపై చర్చించారని అంటున్నారుఅయితే లేటెస్ట్‌గా వైసీపీ కాస్త దూకుడు పెంచినట్లు కనిపిస్తోంది. కల్తీ నెయ్యి ఇష్యూలో సిట్ రిపోర్ట్ తర్వాత చాలా మంది లీడర్లు లైవ్ లైట్‌లోకి రావడం..కూటమిపై డైరెక్ట్ అటాక్ చేస్తుండటంతో..మరింత పటిష్టమైన వ్యూహంతో ముందుకెళ్లే ఆలోచన చేస్తోందట కూటమి. ప్రతీ అంశాన్ని రాజకీయంగా పీక్స్‌కు తీసుకెళ్తున్న ఫ్యాన్ పార్టీని ధీటుగా ఎదుర్కోవాలన్నదే చంద్రబాబు, పవన్ డెసిషన్ అంటున్నారు. అయితే చంద్రబాబు, పవన్ ఇద్దరు కీలక శాఖలు చూస్తున్నారు. అవన్నీ నిధులు ఉంటేనే పనిచేయగలిగే శాఖలుఅలాంటి ఇంటర్నల్ అంశాలే కీలకమైనా..ప్రతీసారి ఈ ఇద్దరి భేటీతో అయితే ఇటు కూటమి పార్టీల క్యాడర్‌కు, అటు ప్రజలకు పాజిటివ్ ఇండికేషన్సే వెళ్తున్నాయని చెబుతున్నారు. వారి భేటీ కంటే ముందు జరుగుతున్న రాజకీయ రచ్చ, ప్రజా సమస్యలపై సీఎం, డిప్యూటీ సీఎం భేటీలో ఓ కన్‌క్లూజన్‌కు వస్తున్నారని అంటున్నారు. సేమ్‌టైమ్ కూటమి బలంగా పటిష్టంగా ఉందని మిత్రుల మధ్య సయోధ్య ఉందన్న సందేశం వెళ్తుందని చర్చించుకుంటున్నారు.

# ప్రకాశంలో ఫ్యాన్ కు రెక్కలు కరువు

ఒంగోలు, మార్చి5 ఉమ్మడి ప్రకాశం జిల్లా ఒకప్పుడు వైసీపీ కి బలమైన కోటగా గుర్తింపు పొందింది. వరుస ఎన్నికల్లో పార్టీకి గట్టి మద్దతు ఇచ్చిన ఈ జిల్లా 2024 ఎన్నికలలో మాత్రం భిన్నమైన తీర్పు ఇచ్చింది. దీనికి ప్రతిపక్ష ప్రభావం కంటే, పార్టీ అంతర్గత సమస్యలే ప్రధాన కారణమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రేటర్ రాయలసీమ లో హార్డ్ కోర్ ప్రాంతంగా చెప్పుకునే ప్రకాశం జిల్లా ఇప్పుడు వైసీపీకి ఆత్మపరిశీలన అవసరాన్ని గుర్తు చేస్తోంది.2014 ఎన్నికలలో టీడీపీ , బీజేపీ జనసేన కూటమి బలంగా ఉన్నప్పటికీ, వైసీపీ ఐదు అసెంబ్లీ స్థానాలు గెలుచుకుని తన స్థిరతను చాటుకుంది. 2019లో పరిస్థితి మరింత అనుకూలంగా మారి ఎనిమిది స్థానాలు దక్కించుకుంది. అయితే 2024లో పార్టీ కేవలం రెండు సీట్లకే పరిమితమైంది. అంతేకాకుండా ఒంగోలు లోక్‌సభ స్థానాన్ని కూడా కోల్పోయింది. ఈ పరిణామం జిల్లా రాజకీయాల్లో పెద్ద మార్పుకు సంకేతంగా భావిస్తున్నారు.జిల్లాలో బలమైన నాయకత్వం తగ్గిపోవడం కూడా పార్టీకి ప్రతికూలంగా మారిందని అంటున్నారు. ఒంగోలు మాజీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి టీడీపీలో చేరి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అలాగే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ( జనసేనలోకి మారడం పార్టీకి పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. ఎన్నికల ముందు పలువురు నేతలు పార్టీని వీడడం వల్ల కేడర్‌లో గందరగోళం ఏర్పడింది.ప్రస్తుతం జిల్లాలో టీడీపీ?జనసేన కూటమి బలంగా ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. పది అసెంబ్లీ స్థానాలు ,ఒక ఎంపీ సీటుతో కూటమి ఆధిపత్యం చూపుతోంది. ఈ నేపథ్యంలో వైసీపీకి పునర్వ్యవస్థీకరణ అత్యవసరంగా మారింది. ఓటమి తర్వాత జిల్లా బాధ్యతలను దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కి అప్పగించినప్పటికీ, పార్టీని మళ్లీ ఉత్సాహపరిచే స్థాయిలో చైతన్యం రాలేదని కేడర్ అభిప్రాయపడుతోంది.ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌అప్పుడప్పుడు మీడియా సమావేశాలు నిర్వహించినా, కేడర్‌తో ప్రత్యక్ష సంబంధం పెంచే చర్యలు కనిపించడం లేదని అంటున్నారు. జిల్లాలో సీనియర్ నాయకుడిగా ఉన్న రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి కూడా చురుకుదనం చూపడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఫలితంగా పార్టీ కార్యకర్తలు నాయకత్వంపై స్పష్టమైన దిశానిర్దేశం కోరుతున్నారు.ఓటమి జరిగి ఇరవై నెలలు గడుస్తున్నప్పటికీ, జిల్లా స్థాయిలో నిరాశ వాతావరణం కొనసాగుతోందని చెబుతున్నారు. పార్టీని మళ్లీ బలోపేతం చేయాలంటే సమన్వయం, చురుకైన నాయకత్వం , కేడర్‌కు ధైర్యం చెప్పే కార్యక్రమాలు అవసరమని భావిస్తున్నారు. అధినాయకత్వం ప్రకాశం జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టకపోతే భవిష్యత్తులో మరింత ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు సూచిస్తున్నాయి.

# టిష్యూ ట్రాన్స్ ప్లాంటేషన్లలో ఏపీ టాప్

విజయవాడ మార్చి 5, అవయవాల దానంలో భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆరో స్థానంలో నిలిచిందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆర్గనైజేషన్ రాష్ట్రాల వారీగా అవయవ దానం జాబితా-2025ను ప్రకటించింది. రాష్ట్ర విభజన తరువాత 2015లో ఏర్పాటు అయిన జీవన్ దాన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తెస్తుందన్నారు.ఇటీవల హైకోర్టు ప్రభుత్వాసుపత్రుల్లో అవయవాల మార్పిడి శస్త్ర చికిత్సల గురించి ఆదేశాలు వెలువరించిన నేపథ్యంలో మంత్రి సత్య కుమార్ వైద్య ఆరోగ్య, జీవన్ దాన్ ట్రస్ట్ అధికారులతో సమీక్ష జరిపారు. అవయవాల మార్పిడి శస్త్ర చికిత్సలు జరిగే ఆసుపత్రుల సంఖ్య మూడు నుంచి తొమ్మిదికి పెరిగిందన్నారు ఈ జాబితాలో వైజాగ్ కేజీహెచ్, విమ్స్, గుంటూరు జీజీహెచ్, కర్నూలు జీజీహెచ్, తిరుపతి స్విమ్స్, మంగళగిరి ఎయిమ్స్, పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్-తిరుపతి, కిడ్నీ రీసెర్చ్ సెంటర్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పలాస, జీజీహెచ్ విజయవాడ ఉన్నాయని అధికారులు మంత్రికి తెలిపారు.అలాగే కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, ఒంగోలు, అనంతపురం, వైయస్సార్ కడప, తిరుపతి ఆసుపత్రుల్లో బ్రెయిన్ డెడ్ కేసుల నుంచి అవయవాల తొలగింపు, ఇతర ఆసుపత్రులకు తరలించేందుకు అవసరమైన అనుమతులు ఇచ్చామని జీవన ట్రస్ట్ కోఆర్డినేటర్ రాంబాబు.. మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవయవాల మార్పిడి శస్త్ర చికిత్సలు పెరిగేలా చూడాలని, పురోగతి కనిపించాలని అధికారులను ఆదేశించారు.విశాఖలోని కేజీహెచ్, విమ్స్, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి, కర్నూలు ప్రభుత్వాసుపత్రి ద్వారా ఇప్పటి వరకు బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తులు నుంచి ఎనిమిది కిడ్నీలు, ఒక లివర్ మార్పిడి చేయగా రక్తసంబంధీకుల నుంచి 87 కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు చేసినట్లు అధికారులు వివరించారు. తాజాగా విజయవాడ శివారులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బ్రెయిన్ డెడ్



అయిన వ్యక్తి నుంచి గుండెను స్వీకరించి గుండె మార్పిడి విజయవంతంగా పూర్తి చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది రెండు నెలల కాలంలో 18 మంది బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి 64 అవయవాలు స్వీకరించి 64 మంది జీవితాల్లో వెలుగులు నింపారు. ఇది గడిచిన రెండు సంవత్సరాలతో పోల్చుకుంటే గణనీయంగా అవయవ దాన కేసులు పెరుగుతున్నాయి అనటానికి నిదర్శనం అన్నారు మంత్రి సత్యకుమార్. గత ఏడాది మొదటి రెండు నెలల్లో 12 మంది బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి 31 అవయవ దాన మార్పిడి జరిగితే, 2024 లో 10 మంది బ్రెయిన్ డెడ్ వ్యక్తులు నుంచి సహకరించిన 30 అవయవాల మార్పిడి జరిగాయన్నారు.1200 మంది బాధితులకు రాష్ట్ర జీవన్ దాన్ నూతన జీవితాలను ప్రసాదించిందని బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి అవయవాలను స్వీకరించి బాధితులకు అండగా నిలుస్తూ వారి జీవితాలకు కొత్త వెలుగులు నింపిందన్నారు మంత్రి. గత ఏడాది కాలంలోనే 301 మంది బాధితులకు నూతన జీవితాలను ప్రసాదించి సరికొత్త చరిత్రను రాష్ట్ర జీవన్ దాన్ సృష్టించింది అని పేర్కొన్నారు..రాష్ట్రంలో 20-50 ఏళ్ల వయసు మధ్యలో ఎక్కువ మంది అవయవాలు విఫలమై బాధపడుతున్నట్లు రాష్ట్ర జీవన్‌దాన్ ట్రస్ట్ ద్వారా తెలిసిందన్నారు మంత్రి సత్యకుమార్. ట్రస్టులో ఇప్పటి వరకు 5347 మంది పలు అవయవాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోగా.. వారిలో అధికంగా యువకులే ఉండటం ఉన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 0-09 ఏళ్లలోపు పిల్లలు 38 మంది ఉన్నారని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు.బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి అవయవాలను స్వీకరించే విధంగా వాళ్లకి గౌరవం కల్పించేదానికి జారీ చేసిన జీవో 95 ద్వారా అవయవ దానం చేసిన వ్యక్తికి ప్రభుత్వ లాంఛనాలతో దహన సంస్కరణలు జరుగుతున్నాయని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. అలాగే అవయవదాత కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఆర్థిక సాయం రూ.లక్ష వరకు పెంచే విషయనీ ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలిపారు.

# ఏపీ బియ్యం తెలంగాణకు..

ఏలూరు, మార్చి 5,ఏపీలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడడం లేదు. నిత్యం ఏదో ఒక చోట రేషన్ బియ్యం పట్టుపడుతూనే ఉంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో విధాలుగా కట్టడి చేసే ప్రయత్నం చేసింది. కానీ అడ్డుకట్ట పడడమే లేదు. ముఖ్యంగా కాకినాడ పోర్టు ద్వారా పెద్ద ఎత్తున రేషన్ బియ్యం తరలిపోతుందన్న ఆరోపణలు నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. అందుకు తగ్గట్టుగానే భారీ షిప్ పై తరలిపోతున్న రేషన్ బియ్యం పట్టుబడింది. అప్పటినుంచి కాకినాడ పోర్ట్ పై ప్రత్యేక నిఘా ఉంది. అయితే ఆ పోర్టుపై రేషన్ బియ్యం తరలింపు ఆగిన రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో రేషన్ బియ్యం రవాణా కొనసాగుతూనే ఉంది.రేషన్ బియ్యం విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలకు దిగుతూ వచ్చింది. తనిఖీలను ముమ్మరం చేసింది. అయినా సరే కట్టడి జరగడం లేదు. కొంతమంది మిల్లర్లు, వ్యాపారులు కుమ్మక్కై ఈ దందాకు పాల్పడుతున్నారని స్పష్టమవుతోంది. గ్రామాల్లో కమిషన్ ఏజెంట్లను నియమించుకొని.. ప్రజలు రేషన్ బియ్యం విడిపించిన వెంటనే ఆ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. అదే బియ్యాన్ని కమిషన్ ప్రాతిపదికన మిల్లర్లకు విక్రయిస్తున్నారు. అదే బియ్యం రీ పాలిష్ చేసి లెవీకి పంపుతున్నారు. అదే బియ్యాన్ని మళ్లీ రేషన్ బియ్యం గా మార్చేస్తున్నారు. ఈ దందా కొనసాగుతూనే ఉంది. అయితే తెలంగాణ బియ్యం ఏపీకి.. ఏపీ బియ్యం తెలంగాణకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా తెలంగాణ నుంచి ఏపీకి తరలిస్తున్న బియ్యం నల్గొండ జిల్లాలో పట్టుబడింది.ఇప్పటివరకు ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకున్నారు అక్రమార్కులు. కానీ ఇప్పుడు తెలంగాణ నుంచి ఏపీకి బియ్యం తీసుకొచ్చి చలామణి చేస్తున్నారు. సన్న బియ్యం పేరిట విక్రయాలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. వినియోగదారులు రేషన్ విడిపించిన వెంటనే వారి నుంచి 15 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. అలా కొనుగోలు చేసినందుకు గాను మధ్య వ్యక్తులకు మిల్లర్లు, వ్యాపారులు కిలో దగ్గర నాలుగు రూపాయలు అందిస్తున్నారు. అదే బియ్యాన్ని ఏపీలో 25 రూపాయలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. అంటే కిలో దగ్గర పది రూపాయలు దోపిడీ కొనసాగుతోందన్నమాట. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో పెద్ద ఎత్తున రేషన్ బియ్యం పట్టుబడడంతో అసలు విషయం బయటకు వచ్చింది. గత కొద్దిరోజులుగా ఈ దందా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఎక్కడికక్కడే తనిఖీల ద్వారా ఈ రేషన్ బియ్యం రవాణా కు చెక్ పెట్టేందుకు రెండు రాష్ట్రాల అధికారులు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. విస్తృత తనిఖీలు జరుపుతున్నట్లు సమాచారం. మొత్తానికి అయితే బియ్యం రవాణా కట్టడికి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు రంగంలోకి దిగడం విశేషం.

# వైసీపీలో కొత్త నియామకాలు

కడప, మార్చి 5, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బలపడేందుకు చేయని ప్రయత్నం అంటూ లేదు. జగన్మోహన్ రెడ్డి సర్వ శక్తులు ఒడ్డుతున్నారు. అన్ని సామాజిక వర్గాల నేతలు మొహరిస్తున్నారు. గత కొద్దిరోజులుగా కాపు సామాజిక వర్గం చుట్టూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు తిరుగుతున్నాయి. మరోవైపు ఎస్సీ సామాజిక వర్గం నేతలతో కూడా జగన్మోహన్ రెడ్డి గట్టిగానే మాట్లాడిస్తున్నారు. ఒకవైపు రాజకీయం చేస్తూనే మరోవైపు రాజకీయంగా బలపడాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. అందులో భాగంగా ప్రాంతాలవారీగా పార్టీని బలోపేతం చేసే పనిలో పడ్డారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రతో పాటు గోదావరి జిల్లాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. అందులో భాగంగా పార్టీలో సీనియర్లకు బాధ్యతలు అప్పగిస్తున్నారు. తాజాగా రీజినల్ కోఆర్డినేటర్లను నియమించారు.గతంలో ఉత్తరాంధ్రను ఒక రీజియన్ గా చూసి నియామకాలు చేపట్టేవారు. ఉత్తరాంధ్రలోని ఉమ్మడి మూడు జిల్లాలకు కలిపి ఒక ప్రాంతీయ సమన్వయకర్తను నియమించిన సందర్భాలు ఉన్నాయి. గతంలో ఉత్తరాంధ్ర పార్టీ సమన్వయకర్తగా విజయసాయిరెడ్డి, వై వి సుబ్బారెడ్డి లాంటివారు వ్యవహరించిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఈసారి ఉత్తరాంధ్రను విడగొట్టారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం ఒక రీజియన్ గా చూపి కోఆర్డినేటర్ గా మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడును నియమించారు. మరోవైపు విశాఖ, విజయనగరం రీజియన్ కోఆర్డినేటర్ గా మాజీమంత్రి కురసాల కన్నబాబును, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాను ఒక రీజియన్ గా చేసి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను, ఉమ్మడి పశ్చిమగోదావరి రీజియన్కు మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ ను సమన్వయకర్తగా నియమించారు జగన్మోహన్ రెడ్డి. తద్వారా కీలక నేతలందరికీ బాధ్యతలు అప్పగించినట్టు అవుతుంది.గతంలో రాష్ట్రవ్యాప్తంగా ఐదు రీజియన్లను విభజించి కోఆర్డినేటర్లను నియమించేవారు. ఈ నేపథ్యంలో రకరకాల సమస్యలు వచ్చేవి. ఈసారి అన్ని ప్రాంతాలను కవర్ చేస్తూ.. అందరి నేతలకు బాధ్యతలు అప్పగించాలన్న ఆలోచన లోకి వచ్చారు జగన్మోహన్ రెడ్డి. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో కూడా కోఆర్డినేటర్లను నియమిస్తారని తెలుస్తోంది. త్వరలో జగన్మోహన్ రెడ్డి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు. అంతకంటే ముందే రీజనల్ కోఆర్డినేటర్ల నియామకం పూర్తి చేయాలని భావిస్తున్నారు. ప్రస్తుతం ఆయన అదే పని మీద ఉన్నారు.

# రంగుల మిరపతో పాటు.. మహేంద్ర...

## వైరల్ గా మారిన లోకేష్ ట్వీట్

గుంటూరు మార్చి5, గుంటూరు మిర్చి సాగు అద్భుత దృశ్యాలపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా , ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ మధ్య సోషల్ మీడియా వేదికగా జరిగిన ఆసక్తికర చర్చ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. గుంటూరు జిల్లాలో మిరపకాయలను ఆరబోసిన దృశ్యాలను డ్రోన్ ద్వారా చిత్రీకరించిన వీడియోను ఆనంద్ మహీంద్రా షేర్ చేశారు. పైనుంచి చూస్తుంటే ఎర్రటి తివాచీ పరిచినట్లున్న ఈ దృశ్యం ప్రకృతి సిద్ధమైన హోలీ రంగుల పండుగను తలపిస్తోందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అద్భుతమైన దృశ్యాన్ని కేవలం వ్యవసాయానికే పరిమితం చేయకుండా, ఏపీ ప్రభుత్వం దీనిని ఒక పర్యాటక ఆకర్షణగా మార్చాలని ఆనంద్ మహీంద్రా సూచించారు. శీతాకాలంలో జరిగే ఈ పంట కోత సమయాన్ని పర్యాటక సీజన్‌గా మార్చవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. నేల మీద నుంచి చూస్తే ఈ అందం కనిపించకపోవచ్చని, అందుకే పర్యాటకుల కోసం హాట్ ఎయిర్ బెలూన్ రైడ్స్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని, అలాగే స్థానిక సంగీత, నృత్య ప్రదర్శనలతో ఒక ఫెస్టివల్‌లా దీనిని నిర్వహించవచ్చని అద్భుతమైన ఐడియాలను ఇచ్చారు.ఆనంద్ మహీంద్రా సూచనలపై మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందిస్తూ సానుకూలంగా సమాధానమిచ్చారు. గుంటూరు మిర్చి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, వేల మంది రైతుల కష్టానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఈ రంగుల దృశ్యాన్ని పర్యాటక పరంగా ఎలా అభివృద్ధి చేయవచ్చో పరిశీలించాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు లోకేష్ విజ్ఞప్తి చేశారు. మహీంద్రా ఇచ్చిన సలహాలు స్థానిక రైతుల ఆదాయాన్ని పెంచేందుకు దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదే సమయంలో మంత్రి లోకేష్ చమత్కారంగా మరో ప్రతిపాదన కూడా చేశారు. భవిష్యత్తులో ఏపీపై డ్రోన్ విజువల్స్ తీసినప్పుడు కేవలం వ్యవసాయ క్షేత్రాలే కాకుండా.. రాష్ట్రంలో రాబోయే మహీంద్రా ఆటో ఫ్యాక్టరీ, డిఫెన్స్ ఎస్టాబ్లిష్‌మెంట్స్, ఏరోస్పేస్ పార్కులు కూడా ఆ డ్రోన్ కెమెరాల్లో కనిపించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పారిశ్రామికంగా కూడా ఆంధ్రప్రదేశ్ ఎలా అభివృద్ధి చెందుతోందో ప్రపంచానికి చూపించాలనే తన ఆకాంక్షను ఆయన వెల్లడించారు. ఆనంద్ మహీంద్రాను స్వయంగా ఆంధ్రప్రదేశ్‌కు ఆహ్వానిస్తూ లోకేష్ ట్వీట్ చేశారు. ఏపీలో ఉన్న పారిశ్రామిక మరియు పర్యాటక అవకాశాలను దగ్గరుండి చూపిస్తామని లోకేష్ పేర్కొనడం ప్రాధాన్యత సంతరించుకుంది.నారా లోకేష్ ఈ వీడియో పోస్ట్ చేసిన తర్వాత దీనిపై దేశీయ కార్పొరేట్ దిగ్గజం ఆనంద్ మహీంద్రా స్పందించారు. వీడియో అద్భుతంగా ఉందని.. ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉందని ఆనంద్ మహీంద్రా పేర్కొన్నారు. దీనిపై కందుల దుర్గేష్ తో మాట్లాడుతామని.. పర్యటకంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలిస్తామని నారా లోకేష్ పేర్కొన్నారు. అయితే ఇక్కడే నారా లోకేష్ తన లౌక్యాన్ని ప్రదర్శించారు. భవిష్యత్తు కాలంలో ఏపీలో మహీంద్రా ఆటో ఫ్యాక్టరీ, డిఫెన్స్ పార్కులను కూడా ఇలాంటి డ్రోన్ కెమెరాల ద్వారా రూపొందించిన వీడియోలో చూడాలని ఉందని లోకేష్ పేర్కొన్నారు. లోకేష్ అకస్మాత్తుగా తనలో ఉన్న ఈ మాటను బయట పెట్టడంతో ఆనంద్ మహీంద్రా కూడా సానుకూలంగా స్పందించారు.

# ఏలూరు నగరంలో కార్డన్ అండ్ సెర్చ్

ఏలూరుఆపరేషన్ "వజ్రప్రహార్"లో భాగంగా ఏలూరులో భారీ స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ను పోలీస్ మరియు ఈగల్ టీమ్ సభ్యులు ఉమ్మడిగా ఏలూరు వై ఎస్ ఆర్, కాలనీ లో నిర్వహించారు. వైఎస్ఆర్ కాలనీ, పోనంగి పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.పోలీస్ శాఖ, ఈగల్ టీమ్ విభాగానికి చెందిన సుమారు 50 మంది సిబ్బంది ఈ ఆపరేషన్లో పాల్గొన్నారు.. గురువారం తెల్లవారుజాము నుండే ఆయా ప్రాంతాలను చుట్టు ముట్టి ప్రతి ఇంటిని మరియు అనుమానాస్పద ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సత్యనారాయణ 1 టౌన్ సిఐ, అశోక్ కుమార్ 2 టౌన్ సిఐ, కోటే శ్వరరావు 3 టౌన్ సిఐ, ఈగల్ టీమ్ ఆర్.ఎస్. ఐ ఉదయ భాస్కర్, నలుగురు నలుగురు సబ్ ఇన్స్పెక్టర్లు , ఈగల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ ఆపరేషన్ సందర్భంగా సరైన పత్రాలు లేని 14 మోటార్ సైకిళ్ల ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ?? గంజాయి నిల్వలు, అక్రమ రవాణా మరి యు ఇతర అక్రమ కార్యకలాపాలకు పాల్పడే అనుమా నితులపై నిఘా పెంచారు. తనిఖీల అనంతరం అధికారులు స్థానిక ప్రజలతో మాట్లాడి పలు కీలక సూచనలు చేసారు. మత్తు పదార్థాల అనర్థాలు గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల యువత భవి ష్యత్తు నాశనమవుతుందని, అటువంటి అసాంఘిక కార్యక లాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

# టీలో యాలకులు కలిపి తీసుకుంటున్నారా? ఒక్కసారి ఇవి తెలుసుకోండి!



యాలకులను ఆహారంలో జోడించడం వల్ల రుచినే కాదు సువాసనను అందిస్తుంది. భారతీయ వంటకాల్లో వీటి ప్రాధాన్యత ఎక్కువ. ఈ మసాల దినుసును బిర్యానీ, కూరలు, టీ, పానీయాల వరకు అన్నింటిలో ఉపయోగిస్తారు. ముఖ్యంగాటీలో యాలకులు వేసి తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. యాలకులు సువాసన, రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: యాలకులు జీర్ణ వ్యవస్థకు చాలా మంచివి. ఇవి జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరచడానికి సహాయపడతాయి, దీని వలన ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ , మలబద్ధకం వంటి సమస్యలను నివారించడానికి యాలకులు సహాయపడతాయి. 'తల్లికి వందనం'లో కోత, అర్హులు వీరే– నిబంధనలు..!! రోగనిరోధక శక్తిని పెంచుతుంది: యాలకులలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇవి శరీరానికి హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి . వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. గుండె ఆరోగ్యానికి మంచిది: యాలకులు గుండె ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ఇవి రక్తపోటును తగ్గించడానికి , కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడానికి సహాయపడతాయి. యాలకులు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ఒత్తిడిని తగ్గిస్తుంది: యాలకుల సువాసన చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. ఇది ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. యాలకులు మెదడును శాంతపరచడానికి , మానసిక స్థితిని మెరుగుపరచడానికి కూడా సహాయపడతాయి.వీర్యంతో సౌందర్యం... సెలబ్రిటీల బ్యూటీ రహస్యం! " నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: యాలకులు నోటి ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ఇవి నోటి దుర్వాసనను నివారించడానికి , చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. యాలకులు దంతాల పురుగును నివారించడంలో కూడా సహాయపడతాయి. శ్వాసకోశ సమస్యలను నివారిస్తుంది: యాలకులు శ్వాసకోశ సమస్యలను నివారించడంలో కూడా సహాయపడతాయి. ఇవి దగ్గు, జలుబు , ఉబ్బసం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. చర్మ ఆరోగ్యానికి మంచిది: యాలకులు చర్మ ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ఇవి చర్మాన్ని తేమగా ఉంచడానికి , చర్మంపై మొటిమలను నివారించడానికి సహాయపడతాయి. యాలకులు చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో కూడా సహాయపడతాయి. "డయాబెటిస్ రోగులకు దివ్యౌషధం.. రైస్‌కు బదులు దీనిని తీసుకుంటే రెట్టింపు ప్రయోజనం!" జుట్టు ఆరోగ్యానికి మంచిది: యాలకులు జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, జుట్టు రాలడాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. యాలకులు జుట్టును బలపరుస్తాయి, జుట్టుకు మెరుపును ఇస్తాయి. టీలో యాలకులు వేసి తీసుకోవడం వల్ల ఈ ప్రయోజనాలన్నీ పొందవచ్చు. యాలకులు ఆరోగ్యానికి చాలా మంచివి మరియు వీటిని ప్రతిరోజు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు.

# డయాబెటిస్ రోగులకు దివ్యౌషధం.. రైస్‌కు బదులు దీనిని తీసుకుంటే రెట్టింపు ప్రయోజనం!



జొన్న సంగటి అనేది దక్షిణ భారతదేశంలో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో ప్రధాన ఆహారంగా ఉపయోగించే ఒక సంప్రదాయ వంటకం. పూర్వం కాలం నుంచి మన పెద్దలు దీనినే ఎక్కువగా తినేవారు. దీనిని రోజూ తీసుకోవడం వల్ల పరిపుష్టిగా ఉండేవారు. జొన్న సంగటిని జొన్న పిండితో తయారు చేస్తారు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ప్రతిరోజూ జొన్న సంగటి తినడం వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు చూద్దాం. పోషక విలువలు జొన్న సంగటిలో అనేక పోషక పదార్థాలు ఉంటాయి, అవి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. జొన్నలలో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, కాల్షియం, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావలసిన శక్తిని అందిస్తాయి. అనేక ఆరోగ్య సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. వైసీపీలోకి రోజా ప్రత్యర్థి – మారుతున్న లెక్కలు..!! జీర్ణక్రియకు మంచిది జొన్న సంగటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు చాలా మంచిది. ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది . మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. ఇది పేగుల కదలికను సులభతరం చేస్తుంది . జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. బరువు నియంత్రణకు సహాయపడుతుంది జొన్న సంగటిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి . ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు నియంత్రణకు చాలా సహాయపడుతుంది. ఫైబర్ కడుపు నిండినట్లు అనిపించేలా చేస్తుంది, దీని వలన ఆహారం ఎక్కువగా తినాలనే కోరిక తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది జొన్న సంగటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా మంచిది. జొన్నలు రక్తంలో చక్కెరను నెమ్మదిగా విడుదల చేస్తాయి, దీని వలన చక్కెర స్థాయి అకస్మాత్తుగా పెరగదు. "వీర్యంతో సౌందర్యం... సెలబ్రిటీల బ్యూటీ రహస్యం! " గుండె ఆరోగ్యానికి మంచిది జొన్న సంగటిలో ఫైబర్ , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది , యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఎముకలను బలపరుస్తుంది జొన్న సంగటిలో కాల్షియం , ఫాస్ఫరస్ పుష్కలంగా ఉంటాయి, ఇవి ఎముకలను బలపరుస్తాయి. ఇది ఎముకల సాంద్రతను పెంచడానికి సహాయపడుతుంది. బోలు ఎముకల వ్యాధిని నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది జొన్న సంగటిలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఇది శరీరాన్ని వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది'కళ్ళ మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!" చర్మ ఆరోగ్యానికి మంచిది జొన్న సంగటిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి చర్మ ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి, చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. జుట్టు ఆరోగ్యానికి మంచిది జొన్న సంగటిలో ఐరన్ , జింక్ పుష్కలంగా ఉంటాయి, ఇవి జుట్టు ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి మరియు జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. అంతే కాకుండా జొన్న సంగటి శరీరానికి శక్తిని అందిస్తుంది. ఇది శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. కండరాలను బలపరుస్తుంది. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జొన్న సంగటిని ప్రతిరోజూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఇది ఒక సంపూర్ణ ఆహారం, ఇది ఆరోగ్యకరమైన జీవనశైలికి చాలా ముఖ్యమైనది.

# పాలు నల్లగా ఇచ్చే జంతువు ఏదో తెలుసా..?

క్షీరదాల ద్వారా ఉత్పత్తి చేయబడే ఒక పోషకమైన ద్రవమే పాలు. ఇది నీరు, చక్కెర, కొవ్వు, ప్రోటీన్ మరియు ఖనిజాలతో సహా అనేక రకాల పోషకాలను కలిగి ఉంటుంది. పాలు సాధారణంగా తెలుపు రంగులో ఉంటాయి, అయినప్పటికీ ఇది ఉత్పత్తి చేసే జంతువు యొక్క జాతిని మరియు ఆహారాన్ని బట్టి మారవచ్చు.అయితే పాలు నల్లగా ఇచ్చే జంతువు ఒకటి ఉందని చాలామందికి తెలియదు. పాలు నల్లగా ఇచ్చే జంతువు ఖడ్గమృగం.దాని పాలు నల్లుపు రంగులో ఉంటాయి. ఖడ్గమృగం పాలు నల్లగా ఉండటానికి గల ప్రధాన కారణం వాటిలో ఉండే అధిక మొత్తంలో ఐరన్. ఖడ్గమృగాల ఆహారంలో ఐరన్ ఎక్కువగా ఉండటం వల్ల, వారి పాలలో కూడా ఐరన్ శాతం పెరుగుతుంది. ఈ ఐరన్ పాలలోని ప్రోటీన్లతో కలిసి నల్లటి రంగును ఇస్తుంది.ఖడ్గమృగం పాలలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. డామినేట్ చేసిన ఏకైక హీరో ఆవు పాలు, గేదె పాలలో కొవ్వు ఎక్కువగా ఉండటం వల్ల అవి తెలుపు రంగులో ఉంటాయి.ఖడ్గమృగం పాలు నీలం రంగులో కూడా ఉంటాయి. ఇది కాంతిని పరావర్తనం చేసే విధానంపై ఆధారపడి ఉంటుంది.ఖడ్గమృగం పాలు మానవులకు అంతగా ఉపయోగపడవు. ఎందుకంటే వాటిలో పోషకాలు తక్కువగా ఉంటాయి.ఖడ్గమృగం పాలు చాలా అరుదుగా లభిస్తాయి. ఎందుకంటే ఖడ్గమృగాలు అంతరించిపోతున్న జంతువులు మరియు వాటిని సంరక్షించడం చాలా ముఖ్యం.

# కళ్ళు మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!



సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు. అన్ని ఇంద్రియాలలోకి కళ్ళు చాలా ముఖ్యమైనవి. మనకు చూపు సరిగా ఉంటేనే ఏ పనైనా చేయగలుగుతాం. అటువంటి కళ్ళ విషయంలో ఎప్పుడూ నిర్లక్ష్యంగా ఉండడం మంచిది కాదు. కళ్ళ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే ఒక్కోసారి చూపుకే ప్రమాదం వస్తుంది. చాలామందికి ఒక్కోసారి చూపు మసక మసకగా కనిపిస్తూ ఉంటుంది. అందుకు ఎన్నో కారణాలు ఉంటాయి. కళ్ళు మసకబారటం వెనుక కారణాలు చూపు మసక సమస్య ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. అసలు ఎందుకు కళ్ళు మసకబారతాయి అంటే.. అనేక కారణాలతో కళ్ళు మసకబారే సమస్య వస్తుంది. కళ్ళల్లో శుక్లాలు ఉన్నా, గ్లోకోమా వంటి సమస్యలతో బాధపడుతున్న, మయోపియా, హైపర్ మెట్రోపియా వంటి కంటి సమస్యల వల్ల కళ్ళు మసకబారుతాయి. అంతేకాదు డయాబెటిస్ బాధితులకు కళ్ళు మసకబారే సమస్య వస్తుంది. డయాబెటిస్ కంటిలోని రక్తనాళాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల కూడా చూపు మసకబారుతుంది. సాయి పల్లవిని డామినేట్ చేసిన ఏకైక హీరో మందులు, ఈ లోపాలతోనూ కళ్ళు మసకబారే సమస్య అంతేకాదు అధిక రక్తపోటు కంటినరాలను దెబ్బతీస్తుంది. దీని వల్ల కూడా చూపు మసకబారుతుంది. ఇక మనం ఉపయోగించే కొన్ని రకాల మందులు కళ్ళు మసకగా కనిపించేలా చేస్తాయి. ఈ సమయంలో వెంటనే డాక్టర్ ను సంప్రదిస్తే మంచిది. అంతేకాదు విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ ఈ వంటి కొన్ని విటమిన్ల లోపం వల్ల కూడా కళ్ళు మసక బారుతాయి. కంటి చూపు తగ్గటం వెనుక ఈ సమస్యలు కొంతమంది శరీరంలో నీటి శాతం తగ్గడం వల్ల కూడా కళ్ళు మసకగా కనిపిస్తాయి. అందుకే నీళ్లు ఎక్కువగా తాగాలి. కళ్ళ చూపు మందగించటం వెనుక ఇంకా ఎన్నో కారణాలు ఉంటాయి. చాలామంది నిద్రలేమి సమస్యతో బాధపడుతూ ఉంటారు. తగినంత నిద్ర లేకపోవడం వల్ల కూడా కళ్ళు మసకగా కనిపిస్తాయి. స్ట్రోక్ తోనూ కంటి చూపు మందగింపు అందుకే ఎనిమిది గంటలు నిద్రపోవాలని వైద్యులు సూచిస్తారు. ఎవరికైనా స్ట్రోక్ వస్తే కూడా చూపు మసకబారుతుంది స్ట్రోక్ కంటికి రక్తాన్ని సరఫరా చేసే నరాలను దెబ్బతీస్తుంది దీనివల్ల చూపు మసకబారుతుంది ఈ సమస్య ఉంటే వెంటనే వైద్యులను సంప్రదిస్తే మంచి ఫలితం ఉంటుంది.

# పొన్నగంటి కూర తింటున్నారా.. అయితే జరిగేది ఇదే..!

పొన్నగంటి కూర అనేది అమరాంథేసి కుటుంబానికి చెందిన ఒక ఆకుకూర. ఇది మంచి పోషక విలువలు గలిగిన ఆకుకూర. దీనిని పప్పులో వేయడం కన్నా వట్టిదే వేయించి తింటే చాలా రుచికరంగా వుంటుంది. ఇది అతి సులభంగా, అతి తొందరగా అభివృద్ధి చెందే ఆకు కూర.పొన్నగంటి కూర ఆకులు ఏడాది పొడవునా లభిస్తాయి. బరువు తగ్గాలనుకునే వారు ఈ ఆకు కూరను తరచూ తింటే మంచిది. ఇందులో కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పొన్నగంటి కూరలో ఉండే ఆరోగ్య ప్రయోజనాలు పొన్నగంటి కూరలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి.పొన్నగంటి ఆకుల్లోని నూనె పదార్థాలు అధిక రక్తపోటును తగ్గించి, గుండె సమస్యలను అదుపులో ఉంచుతాయి. ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ చేరకుండా కూడా కాపాడుతుంది. పొన్నగంటి కూర జీర్ణక్రియను



మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. పొన్నగంటి కూరలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది.47 ఏళ్ల ముసలి సీఎంను రహస్యంగా పెళ్లి చేసుకున్న నందమూరి హీరోయిన్ ఇది కంటి చూపును మెరుగుపరచడానికి సహాయపడుతుంది.పొన్నగంటి కూర చర్మానికి కూడా మంచిది. ఇది చర్మాన్ని తేమగా ఉంచడానికి మరియు చర్మ సంబంధిత సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది. పొన్నగంటి కూరలో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పొన్నగంటి కూరలో కాల్షియం, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడానికి మరియు రక్తహీనతను నివారించడానికి సహాయపడతాయి.పొన్నగంటి కూరను సూప్, కూర, పప్పు వంటి వివిధ రూపాల్లో తీసుకోవచ్చు. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది మరియు ప్రతి ఒక్కరూ దీనిని తమ ఆహారంలో చేర్చుకోవాలని సిఫార్సు చేయబడింది. పొన్నగంటి కూరను ఎలా వండాలో ఇక్కడ కొన్ని చిట్కాలు ఉన్నాయి పొన్నగంటి కూరను శుభ్రంగా కడిగి చిన్నగా తరుగుకోవాలి. నూనెలో ఆవాలు, జీలకర్ర వేసి వేయించాలి.తరువాత ఉల్లిపాయ, పచ్చిమిర్చి వేసి వేయించాలి.పొన్నగంటి కూర వేసి కాసేపు వేయించాలి.రుచికి తగినంత ఉప్పు, కారం వేసుకోవాలి. కొద్దిగా నీరు పోసి మూత పెట్టి ఉడికించాలి.కూర ఉడికిన తరువాత కొత్తిమీర వేసి దించుకోవాలి.పొన్నగంటి కూరను వారానికి ఒకసారైనా తీసుకోవడం మంచిది.

# కీళ్ల నొప్పులకు దివ్యౌషధం.. రోజూ ఒక స్పూన్ ఈ గింజలు తింటే ఇక జన్మలో రావు!

జనపనారతో సంచులు కుడతారు. ఈ నారతో తాళ్లు , అల్లికలు అల్లుతారని తెలుసు . కానీ జనప విత్తనాలు తినొచ్చని మనలో చాలామందికి తెలీదు. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఆరోగ్యానికి నిపుణులు చెబుతున్నారు. జనప విత్తనాలు, శాస్త్రీయ నామం కార్కోరస్ ఒలిటోరియస్. పోషకాలతో నిండి ఉన్నాయి . వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల కలిగే లాభాలను చూద్దాం.. పోషకాలతో సమృద్ధి: జనప విత్తనాలలో ఫైబర్, ప్రోటీన్, విటమిన్లు ఖనిజాలు (కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం), యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. తెలుగు రాష్ట్రాల నుంచి తొలి వందేభారత్ స్లీపర్ – రూట్ ఖరారు..!! రోగనిరోధక శక్తిని పెంచుతుంది: జనప విత్తనాలలో విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. జీర్ణక్రియకు తోడ్పాటు: జనప విత్తనాలలో అధిక ఫైబర్ కంటెంట్ ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: జనప విత్తనాలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. ఖీవఇనీఎవనిటవట 'కళ్ళు మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!" ఎముకలను బలపరుస్తుంది: జనప విత్తనాలలో కాల్షియం, మెగ్నీషియం , ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు ఉంటాయి, ఇవి ఎముకలను బలపరుస్తాయి , బోలు ఎముకల వ్యాధిని నివారిస్తాయి. కీళ్లనొప్పుల నుంచి బయటపడొచ్చు. తరచూ వీటిని తీసుకోవడం వల్ల ఉపసమనం పొందవచ్చు. చర్మ ఆరోగ్యానికి తోడ్పడుతుంది: జనప విత్తనాలలో విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి . వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: జనప విత్తనాలలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది . క్యాలరీలు తక్కువగా ఉంటాయి, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. జనీబీ "ఏపీ ఇంటర్ ప్రాక్టికల్స్ హాల్‌టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారా..?" రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది:




# టీ20 వరల్డ్ కప్: భారత్ - ఇంగ్లండ్ సెమీఫైనల్.. కీలకం కానున్న టాస్.!



టీ20 ప్రపంచ కప్‌లో భాగంగా రెండో సెమీఫైనల్ మ్యాచ్ జరగబోతోంది. ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరగబోయే ఈ మ్యాచ్‌లో టాస్ కీలకం కానుంది. టాస్ గెలిచిన జట్టుకు పిచ్, వాతావరణ పరిస్థితులపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉండటం వల్ల కొంత అదనపు ప్రయోజనం లభిస్తుంది. ఈ నేపథ్యంలో టాస్ గెలిచిన టీమ్.. మొదటగా బౌలింగ్ చేసే అవకాశముంది. గత రికార్డులను పరిశీలిస్తే.. వాంఖడేలో ఛేజింగ్ చేసిన జట్టే అత్యధిక సార్లు విజయం సాధించాయి. దీంతో నేడు భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య పోరులో టాస్ ముఖ్యపాత్ర పోషించనుంది. పిచ్ పరిస్థితులు, వాతావరణ ప్రభావం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఇరు జట్లు తమ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. సాధారణంగా.. టీ20 మ్యాచ్‌ల్లో టాస్ గెలిచిన జట్టు పరిస్థితులకు అనుగుణంగా అప్పటికప్పుడు నిర్ణయం తీసుకుంటుంది. కొన్ని మైదానాల్లో మొదట బ్యాటింగ్ చేయడం వల్ల ఆయా టీమ్‌లకు అనుకూలం కాగా.. మరికొన్ని చోట్ల మంచు ప్రభావం కారణంగా రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడం సులభంగా మారుతుంది. ఈ నేపథ్యంలో టాస్ గెలిచిన జట్టు ప్రత్యర్థిపై వ్యూహాత్మకంగా ఆధిక్యం సాధించే అవకాశం ఉంటుంది. ఇక ముంబై పిచ్ విషయానికొస్తే.. ఇక్కడ రెండోసారి బ్యాటింగ్ చేయడం చాలా తేలిక కానుంది. కావున ఛేజింగ్ చేసిన జట్లే అత్యధికంగా విజయం సాధించాయి. అయితే.. ఐపీఎల్ మ్యాచ్‌ల్లో మాత్రం కొన్నిసార్లు ఈ విధానం బెడిసి కొట్టింది. ఇక.. భారత్, ఇంగ్లండ్ టీమ్‌లను పరిశీలిస్తే ఇరు జట్లూ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమతూకంగా కనిపిస్తున్నాయి. దీంతో టాస్ తర్వాత తీసుకునే నిర్ణయం మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేసే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా సెమీఫైనల్ వంటి కీలక మ్యాచ్‌ల్లో చిన్న తప్పిదం కూడా జట్టు అవకాశాలను ప్రభావితం చేసే ప్రమాదముంది. పిచ్ పరిస్థితులను పరిశీలించి టాస్ గెలిచిన జట్టు మొదటగా ఫీల్డింగ్ ఎంచుకోవడం ద్వారా ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తుంది. అందువల్ల ఈ సెమీఫైనల్ పోరులో టాస్ ఫలితం మ్యాచ్‌పై ఎంత మేర ప్రభావం చూపుతుందన్నది ఆసక్తికరంగా మారింది. క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ కీలక పోరులో ఏ జట్టు ఫైనల్‌కు చేరుతుందో చూడాలి. ఏది ఏమైనా.. టాస్ అనేది ఒక ప్రారంభ ప్రయోజనం మాత్రమే. అత్యుత్తమ ఆటతీరు కనబర్చిన టీమ్‌నే అంతిమంగా విజయం వరిస్తుంది.

## దానిని సరిదిద్దుకోవాలి.. లేదంటే టీమిండియా ఇంటికే!

డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన టీమిండియా.. మరోసారి టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్ పోరుకు సిద్ధమైంది. ముంబైలోని ఐకానిక్ వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్‌తో భారత్ తలపడనుంది. వరుసగా మూడోసారి ఈ రెండు జట్లు సెమీఫైనల్లో తలపడుతుండటం విశేషం. అయితే ఇంగ్లాండ్ లాంటి ప్రమాదకర జట్టుపై గెలవాలంటే టీమిండియా తన ఆటతీరులోనే కాకుండా ఒక కీలక విభాగంలో తక్షణమే మార్పులు చేసుకోవాల్సి ఉంది. భారత జట్టు ప్రస్తుతం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య 'క్యాచ్‌లు జారవిడవడం'. ఈ టోర్నీలో ఇప్పటివరకు భారత్ ఏకంగా 13 క్యాచ్‌లను నేలపాలు చేసింది. ఈ ప్రపంచకప్‌లో అత్యధిక క్యాచ్‌లు డ్రాప్ చేసిన జట్టుగా భారత్ నిలవడం ఆందోళన కలిగిస్తోంది. వాంఖడే లాంటి చిన్న స్టేడియంలో ఫిలిప్ సాల్ట్, జోస్ బట్లర్, హ్యారీ బ్రూక్ వంటి బ్యాటర్లకు ఒక్క అవకాశం ఇచ్చినా వారు మ్యాచ్‌ను పూర్తిగా మార్చేయగలరు. భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కూడా ఫీల్డింగ్ వైఫల్యాలపై స్పందించారు. "ఎవరూ కావాలని క్యాచ్‌లు వదలరు. మేం ఫీల్డింగ్‌పై కఠినంగా శ్రమిస్తున్నాం. కానీ మైదానంలో జరుగుతున్న ఈ తప్పిదాలు మాకు పెద్ద చిక్కుగా మారాయి" అని ఆయన పేర్కొన్నారు.



కేవలం కొన్ని పరుగుల తేడాతోనే మ్యాచ్ ఫలితాలు తారుమారయ్యే సెమీఫైనల్ వంటి కీలక మ్యాచ్‌లలో ఫీల్డింగ్ లోపాలు టీమిండియాను టోర్నీ నుంచి నిష్క్రమించేలా చేయవచ్చు. ఫీల్డింగ్ మాత్రమే కాదు.. టీమిండియా బ్యాటింగ్ కూడా ఈసారి ఆశించిన స్థాయిలో లేదు. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు జింబాబ్వే, వెస్టిండీస్‌పై గెలిచినా, దక్షిణాఫ్రికా చేతిలో ఓటమి పాలైంది. బ్యాటర్లు నిలకడగా రాణించలేకపోతున్నారు. మరోవైపు బౌలింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి మినహా ఇతర బౌలర్లు పెద్దగా ప్రభావం చూపడం లేదు. సెమీఫైనల్లో గెలవాలంటే బుమ్రాకు ఇతర బౌలర్ల సహకారం చాలా అవసరం. ఇంగ్లాండ్ జట్టు సూపర్-8 దశలో అజేయంగా నిలిచి మంచి ఊపులో ఉంది. పాకిస్థాన్, న్యూజిలాండ్‌లపై విజయం సాధించి సెమీస్‌కు చేరుకుంది. ఇంగ్లాండ్ బ్యాటర్లు ఏ క్షణమైనా విధ్వంసం సృష్టించగలరు కాబట్టి, భారత్ ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి. ఒక్క క్యాచ్ డ్రాప్ చేసినా అది అదనంగా 30-40 పరుగులకు దారితీసే అవకాశం ఉంది. సొంత గడ్డపై జరుగుతున్న ఈ కీలక పోరులో గెలిచి ఫైనల్‌కు వెళ్లాలంటే, టీమిండియా తన ఫీల్డింగ్ లోపాలను సరిదిద్దుకుని పకడ్బందీగా బరిలోకి దిగాలి. మరి వాంఖడే గడ్డపై భారత్ ఆ అదృశ్య లోపాన్ని అధిగమిస్తుందో లేదో చూడాలి.

## టీ20 ప్రపంచకప్‌లో ఫిన్ అలెన్ సంచలనం? 33 బంతుల్లో సెంచరీ, గేల్?యువరాజ్ రికార్డులు బద్దలు

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో న్యూజిలాండ్ ఓపెనర్ ఫిన్ అలెన్ అద్భుత ప్రదర్శనతో చరిత్ర సృష్టించాడు. ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్ 2026 సెమీఫైనల్లో సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 33 బంతుల్లోనే శతకం బాది ప్రపంచ క్రికెట్‌ను ఆశ్చర్యానికి గురిచేశాడు. దీంతో టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన బ్యాటర్‌గా ఫిన్ అలెన్ కొత్త రికార్డు నెలకొల్పాడు. ఈ మ్యాచ్ ఈడెన్ గార్డెన్స్, కోల్‌కతా వేదికగా జరిగింది. టీ20 ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌ల్లో సెంచరీ చేసిన తొలి బ్యాటర్‌గా కూడా ఫిన్ అలెన్ చరిత్రకెక్కాడు. అంతేకాకుండా నాకౌట్ మ్యాచ్‌ల్లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ నమోదు చేసిన ఆటగాడిగా నిలిచాడు.

ఇప్పటివరకు ఈ రికార్డు తిలకరత్నే దిల్షాన్ పేరిట ఉండేది. ఆయన 2009 టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్లో వెస్టిండీస్‌పై 96 పరుగులు చేశాడు. తాజాగా అలెన్ శతకంతో ఆ రికార్డు చెదిరిపోయింది.

టీ20 ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌ల్లో అత్యధిక వ్యక్తిగత స్కోర్లు:



100 ఫిన్ అలెన్ vs సౌతాఫ్రికా, కోల్‌కతా, 2026 సెమీఫైనల్
96 తిలకరత్నే దిల్షాన్ vs వెస్టిండీస్, 2009 సెమీఫైనల్
89 విరాట్ కోహ్లీ vs వెస్టిండీస్, 2016 సెమీఫైనల్
86 అలెక్స్ హేల్స్ vs భారత్, 2022 సెమీఫైనల్
85 మార్లన్ శామ్యూల్స్ vs ఇంగ్లాండ్, 2016 ఫైనల్
85 కేన్ విలియమ్సన్ vs ఆస్ట్రేలియా, 2021 ఫైనల్

క్రిస్ గేల్ రికార్డు బద్దలు

ఈ సెంచరీతో ఫిన్ అలెన్ మరో అరుదైన రికార్డును కూడా సాధించాడు. టీ20 ప్రపంచకప్‌లో ఇప్పటివరకు అత్యంత వేగవంతమైన సెంచరీ క్రిస్ గేల్ పేరిట ఉండేది. ఆయన 2016లో ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్‌పై 47 బంతుల్లో శతకం బాదాడు. ఇప్పుడు అలెన్ కేవలం 33 బంతుల్లో సెంచరీ పూర్తి చేసి గేల్ రికార్డును అధిగమించాడు. అంతర్జాతీయ టీ20ల్లో న్యూజిలాండ్ తరపున కూడా ఇదే అత్యంత వేగవంతమైన సెంచరీ. ఇంతకుముందు ఈ రికార్డు గ్లెన్ ఫిలిప్స్ పేరిట ఉండేది. ఆయన 2020లో వెస్టిండీస్‌పై 46 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఫిన్ అలెన్ తాజా శతకంతో ఆ రికార్డు కూడా చెదిరిపోయింది. ఈ మ్యాచ్‌లో అలెన్ కేవలం 19 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. దీంతో టీ20 ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌ల్లో అత్యంత వేగంగా అర్ధశతకం చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో యువరాజ్ సింగ్ పేరిట ఉన్న రికార్డు కూడా బద్దలైంది. 2007 టీ20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాపై యువరాజ్ 20 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. ఫిన్ అలెన్ అద్భుత శతకంతో న్యూజిలాండ్ జట్టు సౌతాఫ్రికాపై 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో న్యూజిలాండ్ ఫైనల్‌కు దూసుకెళ్లగా, సౌతాఫ్రికా ప్రయాణం సెమీఫైనల్ దశలోనే ముగిసింది.

## హోటల్ మహిళా సిబ్బందితో అనుచితంగా ప్రవర్తించిన పాకిస్థాన్ క్రికెటర్



కొలంబో: పాకిస్తాన్ క్రికెటర్ ఒకరు హోటల్ మహిళా సిబ్బందితో అనుచితంగా ప్రవర్తించినట్లు తెలిసింది. టీ20 వరల్డ్‌కప్(లో సూపర్ 8 స్టేజ్‌లో శ్రీలంకతో మ్యాచ్ జరగడానికి ముందు కాండీ హోటల్‌లో ఈ ఘటన జరిగింది. హోటల్‌లోని హౌజ్ కీపింగ్‌కు చెందిన మహిళా సిబ్బందితో అనుచితంగా వ్యవహరించిన ఆ క్రికెటర్‌కు జరిమానా కూడా వేసినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ వరల్డ్ కప్ జట్టులోని ఓ సభ్యుడు ఫిమేల్ హౌజ్‌కీపింగ్ సిబ్బందితో తప్పుగా ప్రవర్తించినట్లు ఓ మీడియా తన కథనంలో పేర్కొన్నది. ఆ మహిళ గట్టిగా అరవడంతో .. అక్కడ ఉన్న హోటల్ సిబ్బంది ఆమెను రెస్క్యూ చేసినట్లు తెలిసింది. ఈ విషయాన్ని పాకిస్థాన్ క్రికెట్ టీమ్ మేనేజర్ నవీద్ చీమాకు ఫిర్యాదు చేశారు. అయితే గోల్డెన్ క్రౌన్ హోటల్ సిబ్బంది మాత్రం ఈ విషయాన్ని సిరీయస్‌గా తీసుకున్నారు. కఠిన శిక్ష విధించాలన్నారు. అయితే పాక్ టీం మేనేజర్ చీమా ఆ ఘటన పట్ల క్రికెటర్ తరపున క్షమాపణలు చెప్పారు. సూపర్ 8 స్టేజ్ ఆఖరి మ్యాచ్‌లో పాకిస్థాన్ నెగ్గినా.. సెమీస్‌లోకి ప్రవేశించలేకపోయింది. హౌజ్‌కీపింగ్ సిబ్బందితో అనుచితంగా వ్యవహరించిన ఆ క్రికెటర్‌పై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు క్రమశిక్షణా కమిటీ చర్యలు తీసుకోనున్నది.

## ఘనంగా అర్జున్ టెండూల్కర్ వివాహం.. స్టార్స్ సందడి..



ముంబై: టీం ఇండియా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు.. అర్జున్ టెండూల్కర్ ఓ ఇంటి వాడయ్యాడు. తన ప్రేయసి సానియా ఛందోక్‌ను అర్జున్ టెండూల్కర్ వివాహం చేసుకున్నాడు. ఈ వివాహ వేడుకకు పలువురు స్టార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. సానియా ముంబైకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలు. ఆమె కూడా వ్యాపారవేత్తే. ముంబైలోని మిస్టర్ పాస్ పెట్ స్పా సంస్థను నడుపుతోంది. చాలా సంవత్సరాల నుంచి సచిన్ కుమార్తె సారాతో సానియాకు అనుబంధం ఉంది. కాగా ఈ వివాహానికి ఐసిసి ఛైర్మన్ జై షా, ప్రముఖ వ్యాపారవేత్త ముకేష్ అంబానీ కుటుంబం, ఎపి మంత్రి నారా లోకేశ్, బాలీవుడ్ స్టార్ షారుక్ ఖాన్, టీం ఇండియా మాజీ క్రికెటర్లు ఎం.ఎస్.ధోనీ, ఇర్ఫాన్ పఠాన్, యుసుఫ్ పఠాన్, సురేశ్ రైనా, ఆకాశ్ చోప్రా, మహమ్మద్ కైఫ్ తదితరులు హాజరై సందడి చేశారు.


## సెమీస్‌లో అతడిని ఆడిస్తే.. విజయం భారత్‌దే: మైఖేల్ వాన్

ఐసిసి టి-20 ప్రపంచకప్ అంతిమ దశకు చేరకుంది. బుధవారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన తొలి సెమీ ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఘన విజయం సాధించి ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. కాగా, గురువారం రెండో సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత్, ఇంగ్లండ్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్స్‌లో కివీస్‌తో తలపడుతుంది. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మైఖేల్ వాన్ భారత జట్టుకు ఓ కీలక సూచన చేశాడు. కుల్దీప్‌కి జట్టులో చోటు కల్పించాలని అన్నాడు. అతడి బౌలింగ్‌లో ఆడటానికి ఇంగ్లండ్ ఆటగాళ్లు ఇబ్బంది పడతారు. లోయర్ ఆర్డర్‌లో తిలక్ వర్మ.. శివమ్ దూబేలను ఆడిచడం అవసరమా.? దానికి బదులుగా కుల్దీప్‌ని జట్టులోకి తీసుకోవాలి. అయితే అతడికి ఆడే అవకాశాలు పెద్దగా రాలేదు కాబట్టి.. ప్రస్తుతం అతడు ఫామ్‌లో ఉన్నాడా? లేదా నాకు తెలియదు. కానీ, ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో అతడిని ఆడిస్తే బాగుంటుంది" అని వాన్ అన్నాడు. అంటే పరోక్షంగా కుల్దీప్‌ని జట్టులో తీసుకుంటే విజయం భారత్ సొంతమవుతుందని అభిప్రాయపడ్డాడు.



## భారత ఆటగాళ్లకు డోప్ టెస్టులు ఉండవు.. పాక్ మాజీ క్రికెటర్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా సెమీఫైనల్ చేరిందనే అక్కసో లేక పాకిస్థాన్ ఇంటి బాట పట్టిందనే బాధనో తెలియదు కానీ ఆ దేశ మాజీ క్రికెటర్లు అనుచిత వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తున్నారు. భారత్ సెమీఫైనల్ కూడా చేరదని, టైటిల్ గెలిచే దమ్ము లేదని పాకిస్థాన్ మాజీ పేసర్ మహమ్మద్ అమిర్ తన అక్కసు వెళ్లగక్కుతుంటే.. భారత ఆటగాళ్లకు ఎలాంటి డోప్ టెస్ట్‌లు ఉండవని అహ్మద్ షాజాద్ ఆరోపించాడు. ఐసీసీ టోర్నీల సమయంలో ఆటగాళ్లకు డోప్ టెస్ట్‌ల నిర్వహిస్తారని, కానీ భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)తమ ఆటగాళ్లను టెస్ట్ చేసేందుకు అనుమతించదని అహ్మద్ షాజాద్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ(డబ్ల్యూఏడీఏ) నిబంధనలకు అనుగుణంగా ఐసీసీ ఆటగాళ్లకు డోపింగ్ పరీక్షలు చేస్తోంది. నిషేధిత పదార్థాలను గుర్తించడానికి ఆటగాళ్ల మూత్ర, రక్త నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహిస్తారు. క్రికెట్ పారదర్శతను కాపాడటానికి టోర్నీలు, ఇతర సమయాల్లోనే ఈ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ నమూనాల్లో ఏవైనా నిషేధిత పదార్థాలు కనిపిస్తే.. సదరు ఆటగాళ్లపై ఐసీసీ కఠిన చర్యలు తీసుకుంటుంది. అయితే బీసీసీఐ తమ ఆటగాళ్లకు ఈ పరీక్షలు చేయకుండా ఐసీసీని అడ్డుకుంటుందని అహ్మద్ షేజాద్ ఆరోపించాడు. ఐసీసీ కంటే తమ వద్దే మెరుగైన టెక్నాలజీ ఉందని చెబుతుందని పేర్కొన్నాడు.'బీసీసీఐ తమ ఆటగాళ్లను ఐసీసీ టోర్నీల సమయంలో డోప్ పరీక్షలు చేయడానికి అనుమతించదు. ఆటగాళ్లు డ్రగ్స్, నిషేధిత పదార్థాలను వాడుతున్నారో లేదో తనిఖీ చేయడానికి ఈ డోప్ టెస్టులు నిర్వహిస్తారు. ఎప్పుడూ ఐసీసీ.. భారత ఆటగాళ్లకు డోప్ పరీక్షలు చేయాలని అడిగినా, బీసీసీఐ దానిని తిరస్కరిస్తుంది. తమ ఆటగాళ్లను పరీక్షించడానికి తమ వద్దే మెరుగైన సాంకేతికత ఉందని వారు చెబుతుంటారు.'అని హార్నా మనా హై టీవీ షోలో షాజాద్ చెప్పుకొచ్చాడు. అయితే ఇందుకు సంబంధించిన ఆధారాలను అహ్మద్ షాజాద్ చూపించలేకపోయాడు.



# సినిమా

## తెలివైన నిర్ణయాలతో దూసుకెళ్తున్న శ్రీలీల..



టాలీవుడ్‌లో తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల ఇప్పుడు తన కెరీర్‌ను ఎంతో జాగ్రత్తగా ప్లాన్ చేసుకుంటూ ముందుకు సాగుతోంది. గ్లామర్, డ్యాన్స్, ఎనర్జీతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ యంగ్ బ్యూటీ, కేవలం ఐటమ్ సాంగ్స్‌కే పరిమితం అయితే కెరీర్‌పై ప్రభావం ఉంటుందని ముందుగానే అంచనా వేసి జాగ్రత్త పడినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.కొన్ని ప్రాజెక్టుల్లో హీరోయిన్ అవకాశంతో పాటు ఐటమ్ సాంగ్ చేయాలని కండీషన్స్ పెట్టినప్పుడు, ఆ ఆఫర్లను సైతం వదులుకోవడంలో ఆమె వెనుకాడలేదని సమాచారం. స్క్రిప్ట్, పాత్ర ప్రాముఖ్యత, భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటోందని, ప్రతి ప్రాజెక్ట్ ముందు కుటుంబ సలహాలు కూడా తీసుకుంటోందని టాక్.ప్రస్తుతం శ్రీలీల తెలుగు సినిమాల కంటే హిందీ, తమిళ చిత్రాలపై ఎక్కువ దృష్టి పెట్టింది. ఇప్పటికే బాలీవుడ్‌లో సంచలన మ్యూజికల్ లవ్ స్టోరీగా తెరకెక్కుతున్న ఆషికి 3 లో ఆమె హీరోయిన్‌గా నటిస్తోంది. ఇందులో బాలీవుడ్ స్టార్ కార్తీక్ ఆర్యన్‌కు జోడీగా కనిపించనుంది. ఈ చిత్రానికి అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తున్నారు. సినిమాలో భావోద్వేగాలు, ఇంటిమేట్ సన్నివేశాలు ఉన్నప్పటికీ, పాత్రకు అవసరమైతే పూర్తి స్థాయిలో న్యాయం చేయడానికి సిద్ధమని శ్రీలీల సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ ఈ సినిమా హిట్ అయితే, ఆమె బాలీవుడ్ కెరీర్‌కు గేమ్ చేంజర్ అవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గతంలో శ్రద్ధా కపూర్కూడా 'ఆషికీ 2'తో భారీ గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే.ఇక ఇదే కాంబినేషన్‌లో మరో యాక్షన్ థ్రిల్లర్ కూడా ప్లాన్ చేస్తున్నారనే వార్తలు బాలీవుడ్ మీడియాలో వినిపిస్తున్నాయి. 'ఫీటమ్ పురా' అనే టైటిల్ పరిశీలనలో ఉందని ప్రచారం. అధికారిక ప్రకటన రానప్పటికీ, ఒక సినిమా సెట్స్‌పై ఉండగానే మరో సినిమా ఆఫర్ రావడం ఆమె క్రేజ్‌ను చూపిస్తోంది. అంతేకాకుండా, కోలీవుడ్ స్టార్ ధనుష్ 55వ చిత్రంలోనూ శ్రీలీల హీరోయిన్‌గా ఎంపికైనట్లు సమాచారం. కెరీర్ ప్రారంభ దశలోనే ధనుష్ సరసన నటించే అవకాశం రావడం ఆమెకు పెద్ద ప్లస్‌గా భావిస్తున్నారు. ఇక టాలీవుడ్‌లో ఆమె నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ త్వరలో విడుదల కానుంది. ఇందులో పవన్ కళ్యాణ్‌కు జోడీగా కనిపించనుంది. ఈ చిత్రం విజయం సాధిస్తే శ్రీలీల పేరు మళ్లీ టాలీవుడ్‌లో మారుమ్రోగడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తెలివైన నిర్ణయాలతో కెరీర్‌ను ప్లాన్ చేసుకుంటున్న శ్రీలీల, దక్షిణాది నుంచి బాలీవుడ్ వరకూ తన మార్క్ చూపించడానికి సిద్ధమవుతోంది. రానున్న రోజులు ఆమె కెరీర్‌కు కీలకంగా మారనున్నాయి.




## విడుదలకు ముందే వారణాసి అరుదైన రికార్డ్..



తెలుగు సినిమా స్థాయిని ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, ఇప్పుడు మరో సంచలనానికి తెరలేపుతున్న విషయం తెలిసిందే. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న 'వారణాసి' చిత్రం విడుదలకు ముందే ఒక చారిత్రాత్మక మైలురాయిని చేరుకోబోతోంది. కేవలం ఇండియాలోనే కాదు, ప్రపంచ సినిమా చరిత్రలోనే నిలిచిపోయేలా ఈ చిత్ర బృందం ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. మంచు ఖండం అంటార్కిటికాలో షూటింగ్ జరుపుకోనున్న తొలి భారతీయ సినిమాగా 'వారణాసి' అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకోబోతోంది. ఆ వివరాలు ఇలా వున్నాయి.. అంటార్కిటికాలో అడుగుపెట్టనున్న తొలి ఇండియన్ సినిమా: సాధారణంగా భారీ బడ్జెట్ సినిమాల్లో మంచు కొండలు లేదా సముద్ర తీరాలను చూపించాలంటే గ్రాఫిక్స్ పై ఆధారపడుతుంటారు. కానీ, రాజమౌళి మార్క్ అంటేనే సహజత్వం. అందుకే 'వారణాసి' తదుపరి షెడ్యూల్ కోసం ఏకంగా అంటార్కిటికాలోని సౌత్ పోల్‌ను ఎంచుకున్నారు. ఇక ఈ విషయాన్ని స్వయంగా చిత్ర కథానాయిక ప్రియాంక చోప్రా, మహేష్ బాబుతో జరిగిన ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. సెట్లు వేయడం కంటే, అసలైన లొకేషన్లలో షూటింగ్ చేస్తే వచ్చే ఆ అనుభూతే వేరని, అందుకే ఈ రిస్క్ తీసుకుంటున్నట్లు చిత్ర యూనిట్ భావిస్తోంది. సవాళ్లతో కూడిన సాహస యాత్ర: అంటార్కిటికా వంటి గడ్డకట్టే ప్రదేశంలో షూటింగ్ చేయడం అంటే మాటలు కాదు. అక్కడ ఉండే విపరీతమైన చలి, వాతావరణ మార్పులు మరియు సామాగ్రిని తరలించడం వంటివి చిత్ర బృందానికి పెద్ద సవాలుగా మారనున్నాయి. ఇక కేవలం విజువల్ ఎఫెక్ట్స్ నమ్ముకోకుండా, ఇంతటి కష్టతరమైన ప్రాంతానికి వెళ్లి షూటింగ్ చేయాలని నిర్ణయించుకోవడం ఈ సినిమాపై ఉన్న అంకితభావాన్ని చాటుతోంది. ఇక ఈ నిర్ణయంతో భారతీయ సినిమా స్థాయిని మరో మెట్టు ఎక్కించేలా 'వారణాసి' రూపుదిద్దుకుంటోంది. సినిమా అడ్వెంచర్ థ్రిల్లర్ కావడంతో, ఈ లొకేషన్లు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తాయని చెప్పడంలో సందేహం లేదు. భారతీయ సినీ చరిత్రలో సరికొత్త అధ్యాయం: ఒకప్పుడు కేవలం స్టూడియోలకే పరిమితమైన తెలుగు సినిమా, ఇప్పుడు ఖండాలు దాటి సౌత్ పోల్ వరకు వెళ్తుండటం నిజంగా గర్వకారణం. 'వారణాసి' సాధించబోయే ఈ ఘనత కేవలం ఒక రికార్డు మాత్రమే కాదు, భవిష్యత్తు తరాల దర్శకులకు ఒక స్ఫూర్తి. ఇక షూటింగ్ ప్లాన్ చేసినట్లుగా సజావుగా సాగితే, ప్రపంచంలోనే అత్యంత కఠినమైన ప్రదేశాల్లో చిత్రీకరించబడిన సినిమాల జాబితాలో మన 'వారణాసి' ముందు వరుసలో ఉంటుంది. ఈ వార్త తో మహేష్ బాబు అభిమానుల్లో అప్పుడే అంచనాలు ఆకాశాన్ని తాకాయి.

## ఇకపై పెద్దతెర-బుల్లితెరకు స్టార్లతో పనే లేదు!

ఇకపై పెద్దతెర- బుల్లితెర స్టార్ల ఉద్యోగాలు ఊస్టింగ్ అవ్వబోతున్నాయా? నటీనటులకు భారీ పారితోషికాలు చెల్లించి కాల్షీట్లు కొనుక్కోవాల్సిన పరిస్థితి ఉండదా? అంటే.. అవుననే తాజా సాంకేతికత నిరూపిస్తోంది. ఆర్జీవీ అలియాస్ రామ్ గోపాల్ వర్మ హెచ్చరికలు నిజం అవ్వడానికి ఇంకెంతో సమయం పట్టదని తాజా పరిస్థితులు చెబుతున్నాయి. ఏఐ బొమ్మ లేదా యానిమేటెడ్ బొమ్మ అని తీసిపారేయడానికి లేదు. చూస్తుండగానే అంతా మారిపోతోంది. శంకర్ 'జీన్స్'లో వర్చువల్ ఐశ్వర్యారాయ్ ని చూపించినప్పుడు గొప్ప ఆశ్చర్యం వ్యక్తం చేసినవారు.. ఇకపై మానవ ప్రపంచంలో సంచరించే వర్చువల్ నటీనటులను చాలా సాధారణంగా తీసుకునే ఛాన్సుందని అంచనా. భవిష్యత్ లో నటీనటులను పూర్తిగా కృత్రిమ మేథస్సుతోనే తయారు చేస్తారనే సంకేతాలు బలంగా ఉన్నాయి. ఇది కేవలం యాంకరింగ్ వరకే పరిమితం కాదు... బుల్లితెర, పెద్ద తెరకు స్టార్లను సరఫరా చేయడానికి ఏఐ చాలా సహకరించబోతోంది. భారతీయ బుల్లితెర చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలుకాబోతోంది. సాంకేతిక పరిజ్ఞానం అంచులను తాకుతూ.. మనుషులకు దీటుగా నటించేందుకు 'నైనా ఏవిటిఆర్' అనే ఏఐ బ్యూటీ సిద్ధమైపోయింది. ఇప్పటికే నైనా నటించిన కొన్ని వీడియోలు, డ్యాన్స్ వీడియోలు, మోడలింగ్ అసైన్ మెంట్లకు సంబంధించిన ఇన్ స్టా వీడియోలు ఇంటర్నెట్ ని కుదిపేస్తున్నాయి. దీనిని నిశితంగా గమనిస్తే... నైనా కేవలం ఒక యానిమేషన్ బొమ్మ మాత్రమే కాదు.. అత్యంత అధునాతనమైన 'మెషిన్ లెర్నింగ్' మోషన్ క్యాప్చర్ టెక్నాలజీల మేళవింపుతో సృష్టించిన ఒక అద్భుత దృశ్య కావ్యం. ఈ సరికొత్త టెక్నాలజీ వల్ల నైనా అనే పాత్రధారి కదలికలు, ప్రవర్తన అచ్చం నిజమైన నటిని తలపిస్తూ ప్రేక్షకులను మాయ చేస్తున్నాయి. నైనాను ఇంత రియలిస్టిక్‌గా చూపించడం వెనుక 'హై-ఎండ్ గ్రాఫిక్స్ రెండరింగ్' సాంకేతికత కీలక పాత్ర పోషించింది. ఆమె చర్మం రంగు, జుట్టు గాలికి ఊగే విధానం, కళ్లలోని సహజమైన మెరుపును గమనిస్తే ఈ బ్యూటీ ఒక వర్చువల్ క్యారెక్టర్ అని నమ్మడం కష్టంగా ఉంది. సాధారణ ఏఐ బొమ్మల్లో ముఖ కవళికలు కృత్రిమంగా, బిగుతుగా ఉంటాయి. కానీ నైనా విషయంలో కోపం, సంతోషం, బాధ వంటి సున్నితమైన ఎమోషన్లను పలికించిన తీరు ఆశ్చర్యపరుస్తోంది. ఈ ఎమోషన్స్ ని పలికించడం కోసం సుమారు 50కి పైగా ఫేషియల్ మ్యాపింగ్ పాయింట్స్ ను వాడారు. అందుకే ఆమె పలికించే హావభావాలు ఆ కిల్లింగ్ లుక్స్ ప్రేక్షకులకు చాలా సహజంగా అనిపిస్తున్నాయి. ఇక నైనా ప్రధాన పాత్రలో రాబోతున్న బుల్లితెర సీరియల్




గురించి పరిశ్రమ వర్గాల్లో భారీ చర్చ సాగుతోంది. బుల్లితెరపై సరికొత్త చరిత్ర సృష్టించబోతున్న ఈ ధారావాహిక 2026 మే నెల చివరి వారంలో లేదా జూన్ మొదటి వారంలో గ్రాండ్‌గా లాంచ్ కాబోతోందని సమాచారం. ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ ఛానల్ స్టార్ ప్లస్ లో ఈ వినూత్న ప్రయోగం ప్రసారం కానుందని టాక్ వినిపిస్తోంది. ఒక ఏఐ నటి పూర్తిస్థాయి లీడ్ రోల్‌లో కనిపించడం ఇదే మొదటిసారి కావడంతో అభిమానులు ఈ తేదీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ఈ సీరియల్ ఒక ప్రయోగాత్మక, గ్లామరస్ యాక్షన్ థ్రిల్లర్ కావడంతో దీనిని ప్రైమ్ టైమ్ అయిన రాత్రి 8 నుండి 10 గంటల మధ్య స్లాట్‌లో ప్రసారం చేసేందుకు ఛానల్ యాజమాన్యం మొగ్గు చూపుతున్నట్లు కథనాలొస్తున్నాయి. ఇందులో నైనా ఒక వర్చువల్ ఏజెంట్‌గా లేదా సూపర్ హ్యూమన్ శక్తి ఉన్న పాత్రలో కనిపిస్తుందని సమాచారం. సమాజంలోని నేరాలను తన స్టైలిష్ మూవ్స్‌తో.. అసాధారణ తెలివితేటలతో ఎలా అడ్డుకుంటుంది? అనేదే ఈ సీరియల్ ప్రధాన కథాంశం. ఈ యాక్షన్ ప్యాక్డ్ డ్రామా బుల్లితెరపై ఒక కొత్త అనుభూతిని ఇస్తుందని మేకర్స్ నమ్ముతున్నారు. ఇక సీరియల్ ప్రారంభం కాకముందే నైనా సోషల్ మీడియాలో ఒక పెద్ద సెన్సేషన్‌గా మారింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ భామకు ఇప్పటికే లక్షలాది మంది ఫాలోయర్స్ ఉన్నారు. తను పోస్ట్ చేసే ప్రతి రీల్.. ప్రతి కిల్లింగ్ మూవ్ నెట్టింట నిమిషాల్లో వైరల్ అవుతోంది. విశేషమేమిటంటే ఒక ఏఐ మోడల్ అయి ఉండి కూడా కూడా దక్కించుకుంటోంది. మనుషులతో సమానంగా క్రేజ్ సంపాదించుకోవడం నైనా సాధించిన పెద్ద విజయం. సాంకేతికత, ఉంటుందో చూపించడానికి నైనా ఇప్పుడు సిద్ధమైపోయింది

## నాగచైతన్య ప్రాజెక్ట్‌కు హీరోయిన్ టెన్షన్!



అక్కినేని నాగార్జున వారసుడిగా టాలీవుడ్‌లో అరంగేట్రం చేశాడు నాగచైతన్య. కానీ ఆశించిన స్థాయిలో మాత్రం కమర్షియల్ స్టార్‌గా స్టార్‌డమ్‌ని, అందుకు తగ్గ బ్లాక్ బస్టర్లని సొంతం చేసుకోలేకపోతున్నాడు. 'తండేల్' మూవీతో వంద కోట్ల క్లబ్‌లో చేరిన చైతూ ఇప్పుడిప్పుడే కమర్షియల్‌గా కొత్త తరహా సినిమాలని ఎంచుకుంటూ కెరీర్‌ని బిల్డ్ చేసుకుంటున్నాడు. ప్రస్తుతం 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు డైరెక్ట్ చేస్తున్న మిస్టిక్ యాక్షన్ థ్రిల్లర్ 'వృషకర్మ'లో నటిస్తున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఫిబ్రవరి 5న భారీ స్థాయిలో ఫస్ట్ గ్లింప్స్‌ని రిలీజ్ చేయబోతున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు జక జకా జరిగిపోతున్నాయి. చైతూ డిఫరెంట్ లుక్‌లో నటిస్తున్న ఈ మూవీ త్వరలోనే పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ ప్రాజెక్ట్ తరువాత నాగచైతన్య చేయబోయే ప్రాజెక్ట్ ఏంటీ? అనే చర్చ ప్రస్తుతం అభిమానుల్లో జరుగుతోంది. ఈ సినిమా తరువాత చైతూ క్రేజీ లైనప్‌ని రెడీ చేసేకుంటున్నారు. దీనితో పాటు మరో రెండు క్రేజీ మూవీస్‌కి రెడీ అవుతున్నాడు. 'సోగ్గాడే చిన్నినాయనా', బంగార్రాజు సినిమాలని అందించిన కల్యాణ్ కృష్ణ కురసాల డైరెక్షన్‌లో ఫాదర్ నాగార్జునతో కలిసి మరో ఫ్యామిలీ డ్రామా చేయబోతున్నాడు. దీనికి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. ఫైనల్‌గా స్క్రిప్ట్ లాక్ చేసిన తరువాత ఈ ప్రాజెక్ట్‌ని అధికారకింగా ప్రకటించనున్నారు. సంక్రాంతి సెంటిమెంట్ నేపథ్యంలో రానున్న ఈ మూవీని 2027 సంక్రాంతికి రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. దీని తరువాత మరో క్రేజీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు. దీనికి 'బెదురులంక' ఫేమ్ క్లాక్స్ దర్శకుడు. చైతూకు క్లాక్స్ చెప్పిన స్టోరీ నచ్చడంతో ఈ మూవీని భారీ స్థాయిలో తెరపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు. ఆ కారణంగానే చైతూ దీని కోసం షెడ్యూల్‌కి 20 రోజులు చొప్పున మూడు షెడ్యూల్స్‌కి గానూ 60 రోజుల పాటు డేట్స్ ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారట. అయితే ఇంత వరకు ఈ మూవీకి సంబంధించి హీరోయిన్ ని ఫైనల్ చేయలేదు. నటనకు మంచి స్కోప్ ఉన్న క్యారెక్టర్ కావడంతో పెర్ఫార్మెన్స్‌కు ప్రాధాన్యత ఇవ్వగల హీరోయిన్ కోసం టీమ్ అన్వేషిస్తోందని తెలిసింది.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**